సూర్య
చిత్తూరు | తిరుపతి
గురువారం | 14 మార్చి 2024 | పేజీలు 10

## గోవిందుని సన్నిధిలో
# గోమాతల ఆత్మఘోష...!

- ⇨ కలికిరి కొండ నిప్పు....
  పశుగ్రాసం లేక అలమటిస్తున్న
  మూగజీవాలు
- ⇨ త్రాగునీటి కోసం పశువులు
- ⇨ పరిసర గ్రామాల వైపు పరుగులు
- ⇨ పశువుల పశుగ్రాసం కోసం
  దాతలు సహకరించాలని
  అర్చకుల ఆవేదన..
- ⇨ వెంకన్న గోవులకు రక్షణ ఏది...

**పెనుమూరు, మేజర్‌న్యూస్**

సృష్టిలో ప్రతి జీవి బ్రతకడానికి ఆహారం ప్రధానం. అయితే అసలే వేసవి.. ఆపై అడవి బుగ్గిపాలు... పశుగ్రాసం కొరత ఈ దుస్థితి కలిగిరి కొండ వెంకన్న గోవులకు ఆకలి ఘోషతో అలమటిస్తున్నాయి. పశుగ్రాసం కొరకు కొండ దిగుతున్న మూగజీవాలు. తిరిగి మళ్లీ కొండ ఎక్కుతున్నాయి...? లేదా అన్నది ప్రశ్నార్థకం..? ఫలితంగా కలిగిరి వెంకన్నకు అభిషేక క్షీరం కరువు .. ఇది పెనుమూరు మండలం లోని కలికిరి వెంకన్న గోవుల ఆత్మఘోష...! కలిగిరి కొండ పై వెంకటేశ్వర స్వామి గోవులకు పశుగ్రాసం లేక ఆకలితో అలమటిస్తున్నాయి.

మిగతా 4 లో



# అభివృద్ధి... సంక్షేమమే జగనన్న ధ్యేయం

**చంద్రగిరి అభివృద్ధే చెవిరెడ్డి లక్ష్యం... ప్రారంబోత్సవాలలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి వెల్లడి**



వాటర్ ట్యాంకును ప్రారంభిస్తున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్**

ప్రతి పల్లెలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని, చంద్రగిరి అభివృద్ధికి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కట్టుబడి శాయశక్తులకు చేసి అభివృద్ధి చేస్తున్నారని యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అన్నారు. చంద్రగిరి మండలం శానంబట్ల, పిచ్చినాయుడు పల్లి, రాయలపురం, గంగుడుపల్లి, దోర్నగంబాల, చంద్రగిరి, రెడ్డివారిపల్లి, తొండవాడ గ్రామ పంచాయతీలలో అభివృద్ధి పనుల ప్రారంబోత్సవాలు చేశారు.

మిగతా 3లో

### కుప్పానికి
# చంద్రబాబు చేసింది శూన్యం

**ఎమ్మెల్సీ భరత్**



చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్సీ భరత్

**శాంతిపురం మేజర్ న్యూస్**

కుప్పం నియోజకవర్గానికి 35 ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉంటూ అందులో 14 ఏళ్ల ముఖ్యమంత్రి పదవిలో కొనసాగిన చంద్రబాబు కుప్పం ప్రాంతానికి ఏమి చేశారని ఎమ్మెల్సీ భరత్ ప్రశ్నించారు. వైఎస్ఆర్ చేయూత పంపిణీ కోసం బుధవారం శాంతిపురంలో జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. బాబు హయాంలో ఎన్ని పేద కుటుంబాలకు సాయం చేసి, వారిని అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండు చేశారు. రోడ్లు, వీధి దీపాలు అంటూ సర్పంచు స్థాయిలో జరిగే పనులను ఆయన సీఎం హెూదాలో చేశారన్నారు. అభివద్ధి అంటే రోడ్డు, బిల్డింగులేనన్న భ్రమలో తెలుగు తమ్ముళ్లు ఉన్నారని చెప్పారు. పొరుగున ఉన్న పల మనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంత కంటే బాగా రోడ్లు వేయించాడని అన్నాడు. సిఎం జగన్మోహన్రెడ్డి సహకారంతో తాను కూడా కుప్పం ప్రాంతంలో పలు రోడ్లు వేయించానని. సచివాలయ ఆర్బీకే, రూరల్ హెల్త్ సెంటర్ భవనాలు కట్టించటంతో పాటు నారు నేడు ద్వారా పాఠశాలల రూపరేఖలు మార్చానని చెప్పారు. ప్రతి కుటుంబం ఆదివ ద్ధి చెందితే సమాజం అభివ ద్ధి చెందుతుందనే సత్యాన్ని సిఎం రుజువు చేసి చూపారన్నారు. 2019 తర్వాత దాదాపు ఐదేళ్ల పాటు అడ్రెస్ లేకుండా ఉన్న టిడిపి నాయకులు ఇప్పుడు గ్రామాల్లోకి వచ్చి రాజకీయాలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితి లేదని భరత్ అన్నారు.

మిగతా 2లో

# పొత్తులతో తెలుగు తమ్ముళ్ల తిప్పలు

**టీ జే బీ పొత్తుతో జనసేనలో జోష్... టిడిపిలో గందరగోళం... బిజెపిలో కొత్త చిగురు...! తిరుపతి టికెట్ జనసేనకు ఇస్తే టిడిపిలోని ఎమ్మెల్యే అభ్యర్థుల రేస్‌లో ఉన్నవారి కథేంటి ...జనసేనతో కలిసి పని చేస్తారా...? ఒంటరి పోరాటాలు చేస్తారా...? మరోపక్క మా పరిస్థితి ఏమిటి అంటున్న మాజీ ఎమ్మెల్యే...టిడిపి అధిష్టానంపై గుర్రు మంటున్న తెలుగు తమ్ముళ్లు**

**తిరుపతి రెవిన్యూ మేజర్ న్యూస్**

తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల పొత్తు దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తుంది. దీంతో తిరుపతి జిల్లా పరిస్థితి ప క్కన పెడితే తిరుపతి నియోజకవర్గ పరిధి, లోని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థుల రేసులో ఉ ఒన్న తెలుగు తమ్ముళ్ల గుండెల్లో రైళ్లు పరుగులు తీస్తున్నాయి. గత 30 సంవత్సరాలు టిడిపిని అంటిపెట్టుకొని పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సైనికుల పనిచేసిన తెలుగు తమ్ముళ్లలో గందరగోళ పరిస్థితి ఏర్పడిందని చెప్పక తప్పదు. మొత్తం మీద పొత్తులు అనేది పెద్దల నిర్ణయం పై ఆధారపడి ఉంటుంది అనేది జగమెరిగిన సత్యం. అయితే తెలుగు తమ్ముళ్లు బలం బలగం మాదే అంటూ స్వరాలు పెంచుతున్నారు. అటు జనసేనకి ఇటు బిజెపికి జన సమీకరణ యువత సరైన క్యాడర్ లేని నేపథ్యంలో తెలుగు తమ్ముళ్లు ఆ రెండు పార్టీలకు వెన్నెముక అని చెప్పక తప్పదు అని తెలుగు తమ్ముల నుండి వినిపిస్తున్న మాటలు. మరోపక్క మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తిరుపతి ఎమ్మెల్యే సీటు టిడిపి తరఫున తమకే దక్కుతుందని ఒకవేళ జనసేన పార్టీకి ఇస్తే ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను అయిన ఒప్పించి తిరుపతి సీటును దక్కించుకుంటానని అటు టిడిపి ఇటు జనసేన పార్టీ పెద్దలతో నిరంతర మంతనాలు జరుపుతూ పావులు కదుపుతున్న విషయం అందరికీ విధితమే. . ఈ నేపథ్యంలో గత రెండు పర్యాయాలు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను కలిసి తన బాధను చెప్పుకునేందుకు వెళ్లినట్లు తెలుస్తుంది. అయితే ఇంకా పవన్ కళ్యాణ్ అపాయింట్మెంట్ దొరకని నేపథ్యంలో ఆయన క్రింద కేడర్ ని కలిసి తన బాధను చెప్పుకున్నట్లు సమాచారం.

మిగతా 2లో

# రమణీయమైన కవిత్వం మొల్లమాంబ ప్రత్యేకం

**జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పటేల్**



నివాళులు అర్పిస్తున్న ఎస్పీ పటేల్

**తిరుపతి,మేజర్‌న్యూస్**

ప్రముఖ కవయిత్రి అటుకూరి మొల్లమాంబసరళమైన, రమణీయమైన కవిత్వం ప్రత్యేకమని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ అన్నారు. మొల్లమాంబ జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించడంతో బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొల్లమాంబ చిత్ర పటానికి జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించి మాట్లాడారు. రామాయణంను వివిధ భాషలలో ఎందరో కవులు రచించారు.

మిగతా 3 లో

### రానున్న సార్వత్రిక ఎన్నికలకు
# సన్నద్ధంగా ఏర్పాట్లు చేపడుతున్నాం

**జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ**



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

**తిరుపతి రెవిన్యూ, మేజర్‌న్యూస్**

రానున్న సార్వత్రిక ఎన్నికలు 2024 కు సంబంధించి వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పక అనుసరించాలి అని, ఎన్నికల సన్నద్ధతపై అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా.జి.లక్ష్మీశ పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరం నందు కలెక్టర్ ఆధ్వర్యంలో క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్, ఎన్నికల సన్నద్ధత పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు

2లో..

**అభివృద్ధి పనులన్నీ వైయస్సార్ పాలనలోనే**

4లో..

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్ ( సాయంత్రం)
6.27 ( గురువారం )
సహారీ ( ఉదయం)
4.53 ( శుక్రవారం )

మొదటిపేజీతరువాయి....

## పొత్తులతో
# తెలుగు తమ్ముళ్ల తిప్పలు

ఒకానొక దశలో తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో ఉన్న మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తిరుపతి సీటు నాకే ఇవ్వాలంటూ అటు టిడిపి అధిష్టానం పై ఒత్తిడి తీసు కొని వస్తున్న విషయం అందరికీ మ రోపక్క సీనియర్ నేతలు నరసింహ యాదవ్,సురా సుధాకర్ రెడ్డి, మ బ్బు దేవనారాయణరెడ్డి , ఊక విజయ్‌కుమార్, డాక్టర్ కోడూరు బాలసుబ్రమ ణ్యం, జేబీ శ్రీనివాసులు మరో ఇ ద్దరు తెలుగు దేశం పార్టీ అధి ష్టానం పై గుర్రు మంటు న్నారు. ఇన్నేళ్లుగా తెలుగుదేశం పార్టీ జెండా ను భు జాన వేసుకుని సైనికులా పనిచేసిన తమకు ఎమ్మెల్యే సీటు వస్తుందో ఏమోనని ఎంతో ఆశతో ఎదురు చూ శారు. అయితే టిడిపి జనసేన బిజెపి పా ర్టీ లతో జతకట్టడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మ రోపక్క టిడిపి అధిష్టానం ఎలా ఆదేశిస్తే అలా సద్దుకొ ని పోతామని చెబుతున్నా రు.2024 ఎన్నికల్లో టిడిపి నేతలు తెలుగుతమ్ము ళ్లు మహిళ నేతలు యువత కలిసి జనసేన పార్టీ అభ్యర్థి గెలుపుకు కలిసి పని చేస్తారా లేకుంటే ఇతర పార్టీల వైపు మొగ్గుచూపుతారా అనేది త్వర లో వారి భవితవ్యం తేలనుంది.వీరితోపాటు వారి వారి బాధలను చెప్పుకునేందుకు మరింతమంది ఎ మ్మెల్యే అభ్యర్థి రేసులో ఉన్న సీనియర్ నేతలు నర సింహయాదవ్, సురాసుధాకర్‌రెడ్డి మబ్బు దేవనా రాయణరెడ్డి, ఊకవిజయ్‌కుమార్, డాక్టర్ కోడూరు బాలసు బ్రమణ్యం, జేబీ శ్రీనివాసులుమరో ఇద్దరు టిడిపి నేతలు పార్టీ అధిష్టానం పై కారాలు మిరి యాలు నూరుతు న్నారు. టిడిపి అధిష్టానం పెద్దల ఆ దేశాల మేరకు 2024 ఎన్నికల్లో వీరందరూ ఒ కటై కొత్తగా బరిలో దిగనున్న జనసేన పార్టీ తిరు పతి ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తారా ఒం టరి పోరాటాలకు సిద్ధమ వుతారా లేకుంటే ఇతర పార్టీల వైపు మొగ్గు చూపు తారా అనేది త్వరలో తేల నుంది. మరోపక్క పవన్ కళ్యాణ్ తిరుపతి ఎ మ్మెల్యే అభ్యర్థి రేసులో ఉంటారా లేకుంటే ఎంపీ అభ్యర్థిగా నిలబడతారా అనేది ఆయన మనసులో మాట. మొత్తం మీద పిల్లులు పిల్లులు రొట్టె కోసం కొట్లాడుకొని కోతికి లాభం అయినట్లు టిడిపి జనసేన పార్టీలు కొట్టుకొని చివరికి బిజెపి కి తిరు పతి ఎమ్మెల్యే సీటు ఇచ్చే అవకాశం కనిపిస్తున్నట్లు తెలుగు తమ్ముళ్ల నుండి వినిపిస్తున్న విశ్వసనీయ సమాచారం. అసలు తిరుపతి సీటు జనసేనకా టి డిపి కా లేకుంటే బిజెపి పార్టీకి దక్కుతుందా అనేది త్వరలో తేలనుంది. ఏది ఏమైనా ఈ పర్యాయం టిడిపి జనసేన బిజెపి పొత్తులతో ఆ మూడు పార్టీ లకు లాభం చేకూరుతుందా లేకుంటే అధికార పార్టీకి లాభం చేకూరుతుందా అనేది తిరుపతి నియోజకవర్గ ఓటర్ల చేతుల్లో ఉంది అని చెప్పక తప్పదు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్త
# అనారోగ్యంతో మృతి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**
కార్వేటినగరం పంచాయతీ చెందిన తెలుగు దేశం పార్టీ మైనారిటీ సీనియర్ నాయకుడు మహమ్మద్ అనారోగ్యంతో మృతి చెందినతో మృతదేహానికి నివాళులు అర్పించిన తెలుగు దేశం పార్టీ నాయ కులు డాక్టర్ థామస్ తమ్ముడు నీది మండల అధ్యక్షులు చెంగల రాయ్ యాదవ్, అనంతరం వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి ఎనలేని కృషి చేశారని వీరి సేవ లు మరువలేమన్నారు, వీరి మురిసిపట్ల పార్టీకి తీరనిలోటు అన్నారు. మృతదేహానికి మండల ప్ర ధాన కార్యదర్శి రాజేంద్ర రెడ్డి,పట్టణ అధ్యక్షులు జగన్నాథం, చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ రైతు అధ్యక్షులు నాగేశ్వర రాజు, మాజీ డి ఎల్ డి ఏ చైర్మన్ తిరుమల నాథ్, బీసీ నాయకుడు రవి యాదవ్, ముస్లిం మైనార్టీ నియోజవర్గ నాయకులు నౌషాద్, సందానీ, చెల్లాయ్య, భూపాల్ రెడ్డి, వసీం, తాజు పాల్గొన్నారు.

# సంత వేలంలో పంచాయితీకి 22 లక్షల రూపాయలు ఆదాయం



**శాంతిపురం: మేజర్‌న్యూస్...** మండలంలో మేజర్ పంచా యతీ అయిన కెనమాకుల పల్లె పంచాయతీకి 22 లక్షల రూపా యలు ఆదాయం చేకూరింది. పంచాయతీ పరిధిలోని బడుగు మాకుల పల్లె వారపు సంత వేలం పాటను బుధవారం కెనమా కులపల్లె గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలంపాటలో ఎద్దులు పశువులు వారపు సంత రూ.8,71,000/-, కు వీకోట కు చెందిన శ్రీని వాసులు కైవసం చేసుకున్నారు. అం గళ్లు కూరగాయల వారపు సంత మూడు లక్షల 70 వేల రూపాయ లకు శాంతిపురంకు చెందిన మ ంగమ్మ కైవసం చేసుకున్నారు. ప్రై వేటు వాహనాల రుసుము వసూ ళ్లకు సంబంధించి నాలుగు లక్షల 99 వేల రూపాయలకు గడ్డురుకు చె ందిన రమేష్ కైవసం చేసుకు న్నారు. గొర్రెలు కోళ్లు వారపు సం తను నాలుగు లక్షల అరవై వేల రూపాయలకు శాంతిపురం చెందిన ఎం సుబ్రహ్మణ్యం కైవసం చేసుకున్నారు. ఈ వేలంపాటను స్థానిక సర్పంచ్ ఏవి జయరాం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు అశ్వత్ నారాయణ, ఈ వోపీఆర్డి రవి నాయక్, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పి టిసి సభ్యులు శ్రీనివాసులు,కో ఆప్షన్ నెంబర్ ని సార్, వార్డు మెంబర్లు ఇతర ప్రజాప్రతినిధులు పంచాయతీ ప్రజలు పాల్గొ న్నార

# నియోజక వర్గంలో అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేస్తా

**చిత్తూరు నియోజక వర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.** చిత్తూరు నియోజక వర్గం లోని అన్ని రంగాలను అభివృద్ధికి కృషి చేస్తానని చిత్తూరు నియోజక వర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ తెలిపారు. బుదవారం నగరం లోని ఒక ప్రైవేట్ హొటల్ లో న్యాయ వాదులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశం లో ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో విద్యా, వైద్య, వ్యాపార రంగా లలో పాటు పారిశ్రామిక రంగాలను అభివృధి చేయడంతో పా టు స్థానిక ప్రజల సమస్యల పరిష్కారం చేయడం కోసం అను నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ ఆత్మీయ స మావేశంలో టిడిపి పార్లమెంట్ అభ్యర్థి వరప్రసాద్, న్యాయవా దులు సురేంద్ర కుమార్, అశోక్ యాదవ్ పాల్గొన్నారు.

# బ్లూమింగ్ బర్డ్స్‌లో సైన్స్‌డే వేడుకలు

**- ఆకట్టుకున్న విద్యార్థుల సైన్స్ వినూత్న ప్రదర్శనలు- పలువురికి ప్రధానం**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి స్వర్ణముఖి నది తీరాన ఉన్న బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాలలో బుధవారం సైన్స్ డే వేడుకలు ఘ నంగా నిర్వహించారు. విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు ఆకట్టు కున్నాయి. సైన్స్ డేని పురస్కరించుకొని చంద్రగిరిలో ఉన్న బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాలలో సైన్స్ డే వేడుకలు ఘనంగా జరి గాయి. రెండవ తరగతి నుంచి, పదవ తరగతి వరకు విద్యా ర్థులు తమ నైపుణ్యం ప్రదర్శించి సైన్సును కళ్ళకు కట్టినట్టు చూపించారు. సైన్సు ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. శరీర భాగాలు, వాటి ఆకృతులు, నేటి సమాజంలో అత్యంత వి లువైన వస్తువుగా పరిగణిస్తున్న సెల్ ఫోన్లు, అవి పని చేసే విధానం, వాటి వల్ల సమాజానికి ఉపయోగం, జంతువులు, వా టి శరీర ఆకృతులు, పూర్వకాలంలో టెలివిజన్‌లు, రేడియో లు, వాటి పనితనం గురించి కళ్లకు కట్టినట్లు ప్రయోగాలు చేసి విద్యార్థులు చూపించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు, వి ద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు చేసిన ప్రయోగాలను చూసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల క రస్పాండెంట్ హితేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ సైన్స్ డే జరి గిపోయిన, ఆలస్యంగా విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకే సైన్స్ డే నిర్వహించామన్నారు. విద్యార్థులు తమకు ఇష్టం వచ్చి న ప్రయోగాలను చేసుకురావాలని తెలిపామని, వాళ్ల ప్రతిభ వెలకట్టలేనిదని ఆయన వెల్లడించారు. ఉత్తమంగా ప్రయోగాలు చేసిన పలువురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వేణుగోపాల్ రెడ్డి, బాధ్యులు సుమతి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాణిపాకం వరసిద్ధిని సేవలో 46 మంది విదేశీ భక్తులు



**ఐరాల, (మేజర్ న్యూస్)** కాణిపాకం స్వయంభూ శ్రీ. వరసిద్ది వినాయక స్వామి వారి ని కెనడా, అమెరికా, యు కె నెదర్లాం డ్,జర్మనీ, రష్యా, వంటి విదేశాలకు చెందిన 46 మంది భక్తులు బుధవారం దర్శించుకున్నారు. స్వామి వారిసందర్శ నార్థం వి చ్చేసిన విదేశీ భక్తులకు ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ అధికార్లు స్వామి వారి దర్శన భాగ్యం కల్పించారు. త రువాత వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యే క పూ జలు నిర్వహించారు. అనంతరం వారికి వేదపండితులచే అశ్వ రచన చేసిన తరువాత ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మొదటిపేజీతరువాయి....

## రానున్న సార్వత్రిక ఎన్నికలకు
# సన్నద్ధంగా ఏర్పాట్లు చేపడుతున్నాం

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదు పాయాలు కల్పించడం జరిగిందని, అయినప్పటికీ మరొక సారి ఈఆర్‌ఓ లు సరి చూసుకోవాలని తెలిపారు. ఈకాం శాంతన్‌దల్ వారికి ఫ్లూట్ గుర్తు భారత ఎన్నికల కమిషన్ నుండి ఆం.ప్ర రాష్ట్రంలో ఎన్నికలకు కామన్ సింబల్ కేటా యించడం జరిగింది అని తెలిపారు. సిఈఓ వారి అనుమ తించిన ఓటరు జాబితా నుండి తొలగింపులు నియోజక వ ర్గాల వారీగా 120-గూడూరు 538, 121-సూళ్లూరు పేట 605, 122-వెంకటగిరి 744, 166-చంద్రగిరి 1680, 167-తిరుపతి 856, 168-శ్రీకాళహస్తి 571, 169-సత్యవేడు 76 అనుమతి సూచనలు అందాయని తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు 2024 లో వినియోగించే వాటికి జిల్లా ఎన్నికల అధికారి తిరుపతి వారి ద్వారా నిర్ధారించిన ధరల పట్టిక రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించి వివరిం చారు. వివిధ రాజకీయ పార్టీలు, ఎన్నికల అభ్యర్థి వారు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పక అనుసరించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు నిష్పా క్షిక ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసు కుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈవిఎం లను శిక్షణకు వాడే వాటిని డెమో పర్పస్ అని స్టిక్కరింగ్ వేయాలని, వాటి రవాణా అత్యంత జాగ్రతగా పక్కా పోలీస్ బందోబస్తు నడు మ చేయాలని అన్నారు. ఈఆర్‌ఓ లు స్ట్రాంగ్ రూం లకు స ంబంధించి పూర్తి స్థాయిలో ఏర్పాట్లు ఉండేలా చూడాలని ఆదేశించారు. కలెక్టర్ సూచనల మేరకు డిఆర్‌ఓ పెంచల కిషోర్ వివరిస్తూ 2023 ఏప్రిల్ 15 నుండి 11 మార్చి 2024 నాటికి 6,7 8 పార్మ్ 11516 పెండింగ్ ఉన్నా యని తెలిపారు. అందులో ఫారం 6 కు సంబంధించి 33 53, ఫారం 6 ఏ - 7, ఫారం 7 - 5272, ఫారం 8 - 2884 పెండింగ్ లో ఉన్న వాటిని త్వరిత గతిన పరిష్కరిం చడం జరుగుతుందన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి, తదితర అంశాలపై ట్రైనింగ్ నోడల్ అధికారి రాంమోహన్ అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో ఈఆర్‌ఓ లు అదితి సింగ్, చంద్రముని, నిషాంత రెడ్డి, కిరణ్ కుమార్, రవి శంకర్ రెడ్డి, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కుప్పానికి చంద్రబాబు చేసింది శూన్యం

కరోనా లాంటి విపత్తు సమయంలో సిఎం ప్రభుత్వం, తనతో సహా వైఎస్‌ఆర్‌సిపి శ్రేణులు ప్రజలకు సేవలు అంది ంచామని గుర్తు చేశారు. ప్రజలు కష్టంలో ఉంటే పొరుగు రాష్ట్రంలో చాక్కున్న వారు ఇప్పుడు అలకాని హామీలతో జ నాన్ని మోసం చేయాలని ప్రయత్నిస్తున్నారని చెప్పారు. కు ప్పంలో ఇళ్లు మాత్రమేకాక ఓటు కూడా లేని దంద్రబాబు మాయ మాటలు జీపులతోనే మతకాలం అక్కడ రాజకీయం చేశానన్నారు. ఎవరికి కష్టం వచ్చినా!!! ఎమ్మెల్యేతో చెప్పు కునే అవకాశం కూడా కుప్పం ప్రజలకు లేదని చెప్పారు. ఏదైనా సమస్యను తీర్చకపోతే సర్పంచు ఎందలను నిల దీస్తున్న జనం ఎమ్మెల్యేను అడగగలరా అనిప్రశ్నించారు. ఈ సందర్భంగా మండలంలోని చేయూత లబ్దిదారులకు రూ.7.80 కోట్ల చెక్కును అందజేశారు. లబ్దిదారులతో కలిసి సిఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెస్కో వైస్ చైర్మెన్ కోదండరెడ్డి, జడ్పిటిసి శ్రీనివాసులు మండల పార్టీ కన్వీనర్ బుల్లెట్ దండపాణి, ఎంపిడివో మైథిలి క్రాంతి పథం ఏపిఎం గ్రేటా సీసీలు భా గ్యలక్ష్మి గోపి కృష్ణ రామచంద్ర వెంకటస్వామి అకౌంటెంట్ యాస్మిన్, వైస్ ఎంపిసి పట్టాలి, రాష్ట్ర కార్పోరేషన్ల డైరెక్టర్లు చంగప్ప, కృష్ణమూర్తి, నాగభూషణమ్మ, నాయకులు రమేష్ నిసార్ ఏవీ జయరాం తదితరులు పాల్గొన్నారు.



మొదటిపేజీతరువాయి....

## రమణీయమైన కవిత్వం మొల్లమాంబ ప్రత్యేకం : జిల్లా ఎస్పీ

వాల్మీకీ రచించిన సంస్కృత రామాయణం గ్రంథాలను మొల్లమాంబ సరళమైన, రమణీయమైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే విధంగా అనువాదం చేసి తెలుగు బాషలో మొల్ల రామాయణంను రాయడం గర్వించదగ్గ విషయ మన్నారు. మొల్లమాంబ గానమయినా, కవిత్వమయినా, బోధనలయినా గ్రామీణ స్థాయి ప్రజల మనస్సుల్లో సుస్థిరమైనప్పుడే చరిత్రలో నిలిచిపోతాయని, ఈ కోవకు చెందిన వారే మొల్లమాంబ అని, విలువలతో కూడిన ఆదర్శప్రాయమైన కవిత్వాన్ని సమాజానికి అందించడం ఆమె ప్రత్యేకత, సొంతం అన్నారు. మొల్ల రామాయణంలో కంద పద్యాలు ఎక్కువగా ఉంటాయన్నారు. తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ కడప జిల్లా గోపవరం గ్రామవాసి కావడం మనందరికీ గర్వకారణం అని, నేటి సమాజానికి ఆమె చూపిన మార్గం ఆదర్శప్రాయమని ఎస్పి కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, శ్రీనివాసరావు సాయుధ దళం, ఏవో కిషోర్ కుమార్, డీఎస్పీలు రవీంద్రారెడ్డి, రమణయ్య, ఎస్బి సీఐ శ్రీనివాసులు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## మొల్ల రచనా శైలి సరళమైనది

### డీఆర్ఓ పుల్లయ్య



నివాళులు అర్పిస్తున్న డీఆర్వో పుల్లయ్య

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**కవయిత్రి మొల్ల తెలుగులో ప్రసిద్ధి చెందిన మొల్ల రామాయణంను రచించారని డిఆర్ఓ బి. పుల్లయ్య అన్నారు .బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కవయిత్రి మొల్ల జన్మదినం సందర్భంగా మొల్ల చిత్ర పటానికి డి ఆర్ ఓ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఈమె కుమ్మరి కుటుంబంలో జన్మించిందని, ఆమె తండ్రి ఆటుకూరి కేసన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడపకు ఉత్తరాన యాభై మైళ్ల దూరంలో ఉన్న బద్వేల్ పట్టణానికి సమీపంలోని గోపవరం గ్రామానికి చెందిన కుమ్మరి అని అన్నారు. కవయిత్రి మొల్ల సంస్కృత రామాయణాన్ని తెలుగులోకి అనువదించిందని, మొల్ల రచనా శైలి చాలా సరళమై నదని,రమణీయమైనదని అన్నారు.మొల్ల శ్రీకృష్ణదేవరాయల పాలనా కాలంలో కవితలు రాశారని ప్రశస్తి అన్నారు. మొల్ల శైలి చాల సరళ మైంది, రమణీయమైందన్నారు. మొల్ల రామాయణంను ఆరు కాండాలలో 871 పద్యాలతో రచించిందని అన్నారు.ఈ కావ్యాన్ని కేవలం ఐదు రోజులలో రాసిందని, ఈ కావ్య రచన ఆనాటి పద్ధతికి విరుద్ధంగా వాడుక భాషకు దగ్గరగా ఉండేదని, తెలుగులో వ్రాయబడిన అనేక రామాయణాలలో మొల్ల రామాయణం చాలా సరళమైనదన్నారు. మొల్ల జ్ఞాపకార్థం 2017లో భారత ప్రభుత్వం మొల్ల తపాలా బిళ్ల విడుదల చేసిందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి రబ్బానీ భాష ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను తనిఖీ చేసిన కమిషనర్ డా.జె.అరుణ



పారిశుద్ధ్య పనులను తనిఖీ చేస్తున్న కమిషనర్

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:**నగరంలో జరుగుతున్న పారిశుధ్య పనులను కమిషనర్ డా. జె అరుణ బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొండారెడ్డిపల్లి, చర్చి వీధిలోని మేజర్ డ్రైన్లను పరిశీలించారు. వేసవి నేపథ్యంలో నగర పరిధిలోని అన్ని మేజర్, మైనర్ మురుగు నీటి కాలువల్లో పుర్తిస్థాయిలో పూడిక తొలగించాలని ఆదేశించారు. పెద్ద మురికినీటి కాలువల్లో పూడికతీత పనులను సత్వరం చేపట్టాలని, ఇందుకోసం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇదే సమయంలో దోమల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా కల్వర్టల్లో కింది భాగంలో ఉండే దోమల నియంత్రణ కోసం స్ప్రేయింగ్‌తో పాటు పాత వస్త్రాలను కర్రలకు కట్టి కాల్చడం ద్వారా దోమలను నియంత్రించాలన్నారు. ఈ ప్రక్రియలు ఉదయం పూట పూర్తిచేయాలని ఆదేశించారు. రాములగుడి వీధి కూడలి వద్ద చేపట్టిన ఈ ప్రక్రియను కమిషనర్ పరిశీలించారు. సాయంత్రం సమయాల్లో ఫాగింగ్ ప్రక్రియ పక్కాగా చేపట్టాలన్నారు. పారిశుధ్య కార్యక్రమాలను మెరుగ్గా చేపట్టాలని ప్రజారాజ్య విభాగం అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్చార్జి ఎంహెచ్వో చిన్నయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కవయిత్రి మొల్లమాంబ జీవితం మహిళలు ఆదర్శం



మొల్లమాంబకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** సంస్కృతంలో ఉన్న రామాయణంను సరళమైన తెలుగు భాషలోకి అనువదించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జీవితం మహిళలు ఆదర్శనీయమని రాయలసీమ రంగస్థలి ఛైర్మెన్ గూండాల గోపినాధ్ అన్నారు. కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను మొల్లమాంబ కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు కేశవ్ వడియార్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహతి కళాక్షేత్రం సమీపంలోని మొల్ల విగ్రహానికి రాయలసీమ రంగస్థలి చైర్మన్ గూండాల గోపినాథ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగులో మొల్ల రామాయణంగా ప్రసిద్ది చెందిన రామాయణంను వ్రాసిన కవత్రి మొల్లమాంబా 16వ శతాబ్దంలో శ్రీకృష్ణదేవ రాయల కాలంలో జీవించిందని ప్రసస్థి అన్నారు. ఆనాటి కాలంలోనే కవయిత్రి మొల్ల సరళమైన తెలుగు భాషలో రచనలు చేసి ప్రసిద్దికెక్కిందన్నారు. 2017లో భారత ప్రభుత్వం మొల్లమాంబా జ్ఞాపకార్థం తపాళా బిళ్ళపై ఆమె చిత్రాన్ని ముద్రించిందని తెలిపారు. ఆమె జీవితం మహిళ లోకానికి ఆదర్శమన్నారు. మొల్లమాంబా జయంతిని ప్రతి సంవత్సరం మార్చి 13వ తేది రాష్ట్ర పండుగగా నిర్వహించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కేవెన్ రాజ, సభ్యులు తొండమునాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, శంబోలా హరినాథ్, సురేష్ స్వామి, రవి యాదవ్, గోపాల్ టీచర్ పాల్గొన్నారు.

# అభివృద్ధి... సంక్షేమమే జగనన్న ధ్యేయం

మొదటిపేజీతరువాయి....

సీసీరోడ్లు, రైతు బరోసా భవనాలు, తారురోడ్లు, గ్రావెల్ రోడ్లు, హెల్త్ క్లినిక్ లు ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో చంద్రగిరి నియోజకవర్గంలో దాదాపు తొమ్మిది వందల కోట్ల రూపాయాలతో అభివృద్ధి చేశారన్నారు. ప్రభుత్వం, తుడా నిధులతో వందలాది సీసీ రోడ్లు నిర్మిం చామన్నారు. సచివాలయ భవనాలు, రైతు భరోసా భవనాలు, హెల్త్ క్లినిక్ లు, ధ్యాన మందిరాలు, సమావేశ మందిరాలు నిర్మించి పంచాయతీ రూపురేఖలు మార్చామన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన నాడు నేడు పథకంతో పాఠశాలలో అత్యంత సుందరమైన భవనాలను నిర్మించామన్నారు. చెవిరెడ్డి కుటుంబం ఎల్లప్పుడూ చంద్రగిరి నియోజకవర్గ ప్రజలను ఆదుకొందని ఆయన వెల్లడించారు. కరోనా సమయంలో, వరదల సమయంలో, పండగలు వచ్చిన, ప్రజలకు కష్టాలు వచ్చినా వ్యక్తిగతంగా ఆదుకొని చెవిరెడ్డి కుటుంబం ఆదరించిందన్నారు. రానున్న ఎన్నికల్లో మా అన్నయ్య చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి, మరోసారి చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి చేసే అవకాశం కల్పించాలని కోరారు. అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, తుడా చైర్మన్ మోహిత్ రెడ్డిని ఆదరించి ఆదుకోవాలని ఆయన కోరారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ఏ గ్రామానికి వెళ్లిన అభివృద్ధి కనబడుతోందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి, జడ్పిటిసి యుగంధర్ రెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షుడు చేగు ప్రశాంత్ గుప్తా, సింగల్ విండో చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# కవయిత్రి మొల్లమాంబ జీవితం ఆదర్శనీయం : మేయర్ శిరీష



నివాళులు అర్పిస్తున్న మేయర్ డా. శిరీష

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**రామాయణం రచియించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జీవితం అందరికి ఆదర్శనీయమని మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయం మొల్లమాంబా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేయర్ పాల్గొని మొల్లమాంబ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ తెలుగులో మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందిన రామాయణంను వ్రాసిన కవత్రి మొల్లమాంబా 16వ శతాబ్దంలో శ్రీకృష్ణదేవ రాయుల కాలంలో మొల్లమాంబా జీవించిందని ప్రసస్థి. ఆనాటి కాలంలోనే కవయిత్రి మొల్ల రచనలు చేసి ప్రసిద్ధికెక్కిందన్నారు. 2017లో భారత ప్రభుత్వం మొల్లమాంబా జ్ఞాపకార్థం తపాళా బిళ్ళపై ఆమె చిత్రాన్ని ముద్రించిందని తెలిపారు. మొల్లమాంబా జయంతిని ప్రతి సంవత్సరం మార్చి 13న రాష్ట్ర పండుగగా జరుపుకోవాలని ప్రభుత్వం నిర్ణయించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, ఉప కమిషనర్ అమరయ్య, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, మేనేజర్ చిట్టిబాబు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, ఫైర్ ఆఫీసర్లు శ్రీనివాసరావు, శ్రీనాథ్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

## కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...**కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు బీసీ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహతి ఆడిటోరియం వద్ద జరిగిన వేడుకలకు మేయర్ డాక్టర్ శిరీష ముఖ్యఅతిథిగా హాజరై మొల్ల విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా నగర మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ 16వ శతాబ్దపు తెలు గు కవయిత్రి మొల్లమాంబ జయంతిని అధికారికంగా నిర్వహించాలని, ప్రభుత్వం ఇటీవల జారీ చేసిందన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మొల్ల విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అదృష్టమని భావి స్తున్నామని తెలిపారు. బి.వి.కేశవులు, సాహితీ వేత్త సాకం నాగరాజు, అంజ య్య,లక్ష్మయ్య యాదవ్, అక్కినపల్లి లక్ష్మయ్య, జమున, సాకం ప్రభా కర్, గోపాల్, అశోక్ సామ్రాట్ యాదవ్, రమణ, వెంకటరమణ పాల్గొన్నారు.

**ఆముదాల తులసిదాస్ ఆధ్వర్యంలో ...**



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

తిరుపతి పార్లమెంటు బీసీ శాలివాహన సాధికారక సమితి అధ్యక్షులు ఆముదాల తులసిదాస్ ఆధ్వర్యంలో కవయిత్రి మొల్ల 584వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. మొల్లమాంబ చిత్రపటానికి శాలివాహన కుటుంబ సభ్యులు పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆముదాల తులసిదాస్ రామాయణాన్ని తెలుగులో రచించిన తొలి కవియిత్రి మొల్ల అన్నారు. మొల్ల జయంతిని జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. శాలివాహన కుటుంబంలో జన్మించినందుకు తమ జన్మసార్థకమైందని తెలిపారు. రామాయణాన్ని తెలుగులో రచించిన కవయిత్రి తమ ఇంటి ఆడపడుచు కావడం పూర్వజన్మ సుకృతం అన్నారు. తిరుమల దేవస్థానంలో ప్రతిరోజు శ్రీవారికి కుమ్మరి కులస్తులు తయారుచేసిన మట్టిపాత్రలతోనే నైవేద్యం సమర్పించడం ఆనవాయితీగా రావడం కుమ్మరి కులస్తులు చేసుకున్న అదృష్టమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, జీవన్, చంద్ర, సాయి, నాగరాజు, మ్యారేజ్ శంకర, కుమారి, విజయలక్ష్మి, రెడ్డప్ప పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో గామి చిత్ర బృందం



శ్రీవారిని దర్శించుకున్న గామి చిత్ర బృందం

**తిరుమల మేజర్ న్యూస్...**తిరుమల శ్రీవారిని గామి చిత్ర బృందం సభ్యులు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపీ విరామ సమయంలో చిత్ర కథానాయ కులు విశ్వక్ సేన్., కథానాయకి చాందిని చౌదరి., దర్శకుడు వి ద్యాధర్ స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదా శీర్వచనం అందించగా. ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్ర సాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల చిత్ర కథానాయకుడు విశ్వక్ సేన్ మాట్లాడుతూ. శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## వైభవంగా ముగిసిన గంగ జాతర

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్**

:కార్వేటినగరం మండలం ఆర్ కే విబి పేట పంచాయతీలో గంగ జాతర వైభవంగా నిర్వహించారు. మ ంగళవారం అర్ధరాత్రి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పురవీ ధుల్లో ఊరేగింపు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు క ర్పూర హారతించి మొక్కులు తీర్చుకొని, వివిధ వేషాలతో ఆకట్టుకునే విధంగా నిర్వహించారు, గ్రామం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. సాయంత్రం అమ్మవారిని నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. గంగ జాతరకు స్థానిక సర్పంచ్ దివ్య, వై స్ ఎంపీపీ మణెమ్మ, తెలుగుదేశం పార్టీ గంగాధర్ నెల్లూరు నియో జకవర్గ అభ్యర్థి డాక్టర్ థామస్, జనసేన పార్టీ నాయకులు యుగ ంధర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఓటింగ్ విధానంపై అవగాహన అవసరం


అవగాహన కల్పిస్తున్న అధికారులు

**సోమల, మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికల్లో ఓటు వేసే విధానం పై ప్రతి ఒక్క ఓటరు అవగాహన కలిగి ఉండాలని ఏపీయం శివయ్య సూచించారు. బుధవారం వెలుగు సామాఖ్య కార్యాలయంలో గ్రామ సామాఖ్య లీడర్లు,సంఘమిత్రలతో సమావేశం నిర్వహించారు. నూతనంగా ఓటరుగా నమోదు చేసుకున్న యువతీ,యువకులకు అవగాహన కల్పించాల్సిన బాద్యత సంఘ మిత్రలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో సీసీలు గంగోజీ,నరసింహులు, మండల సామాఖ్య అధ్యక్షురాలు రెడ్డమ్మ, కార్యదర్శి గౌరీదేవి, కోశాధికారి కోమల పాల్గొన్నారు.

## విద్యార్థులు పరీక్షల్లో ఒత్తిడిలకు గురికాకండి-హెచ్ఎం


మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్ :**పదవ తరగతి పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడిలకు గురికాకూడదని వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు కోరారు. బుధవారం వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం మరియు 10వ తరగతి వీడ్కోలు సమావేశం జరిగింది. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పరీక్షలలో విద్యార్థులు ఉల్లాసంగా పరీక్షలను ఎదుర్కోవాలని, దీంతో ఉత్తమ ఫలితాలను సాధించవచ్చునని తెలిపారు. విద్యార్థులు పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కోవాలన్నారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించి పాఠశాలకు మరియు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా స్పోర్ట్స్ కు సంబంధించినటువంటి మెమొంటోలను మోడల్లను విద్యార్థులకు అందించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంజనీర్స్ అసోసియేషన్ డిస్కం కార్యవర్గం ఎన్నిక


అభినందిస్తున్న దృశ్యం

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:**ఏపీఎస్ఈబి ఇంజనీర్స్ అసోసియేషన్ డిస్కమ్ సెక్రటరీగా,ఉపాధ్యక్షులుగా ఎన్నికైన పుల్లా బాలాజీ, ఉయ్యాల రమేష్‌లు బుధవారం ఏపీ ఎస్పీడీసీఎల్ సిఎండి కే. సంతోష రావును మర్యాదపూరకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎండి సంతోష రావు మాట్లాడుతూ ఏపీఎస్ ఈబి ఇంజనీర్స్ అసోసియేషన్లో ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు విఎన్.బా బు ,ఎన్విఎస్.సుబ్బరాజు, కే. శివప్రసాద్రెడ్డిలను కూడా అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూరకంగా కలిశారు. అసోసియేషన్ సభ్యులు మాధవ రావు, చింతం బాలాజి, భాస్కర నాయుడు, వేణుగోపాల్, గంగాధర్ రెడ్డి, మునిప్రసాద్, జయప్రకాష్, లేడీ రెప్రజెంటేటివ్ స్వాతి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సోమల ఇన్చార్జ్ ఎంపీడీఓగా నారాయణ

**సోమల, మేజర్‌న్యూస్:** మండల ఇన్చార్జ్ ఎంపీడీఓగా నారాయణ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎంపీడీఓగా ఉన్న వరప్రసాద్ వెదురుకుప్పం మండలానికి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా పుంగనూరు మండల ఈఓపీఆర్డీగా విధులు నిర్వర్తిస్తున్న నారాయణను ఉన్నతాధికారులు సోమల ఇన్చార్జ్ ఎంపీడీఓగా నియమించడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. పలువురు ప్రజాప్రతినిధులు ఆయన్ని కలిసి అభినందనలు తెలిపారు. వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# గోవిందుని సన్నిధిలో... గోమాతల ఆత్మఘోష





అసలే కలిగిరి కొండపై పశుగ్రాసం కొరతతో గోవులు బక్కచిక్కి పోతున్నాయి. ఈ పరిస్థితి ఏటా వేసవిలో తలెత్తుతున్నాయి. గత రెండు సంవత్సరాల క్రితం అధికార పార్టీ కలిగిరి వెంకన్న దేవాలయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానంలో విలీనం చేయడం జరిగింది, దీంతో ఆలయ అభివృద్ధికి టీటీడీ దేవస్థానం ట్రస్ట్ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. కలిగిరి కొండ వెంకటేశ్వర స్వామి భక్తులు కోరికలు తీర్చే స్వామిగా ప్రసిద్ధి చెందారు. భక్తులు తమ కోరికలు తీరి నందుకు మొక్కుబడి స్వామివారికి పేరిట గోవులు దానం చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇలా కానుకగా ఇచ్చిన గోవులు కలిగిరి కొండ పై సుమారు 800 పైగా ఉంటాయి.ఇవి కలిగిరి కొండపై గడ్డి మేస్తూ జీవిస్తున్నాయి. ప్రస్తుతం వేసవి కావడంతో గోవులకు కొండపై గడ్డి లేకపో యింది. దీనికితోడు గుర్తుతెలియని వ్యక్తులు కొండకు నిప్పు పెట్టడంతో అడవి కాలిపోయింది. దీంతో గోవులకు గడ్డి కొరత ఏర్పడింది. గతంలో గోవులు త్రాగు నీటి కోసం ఆలయం వద్దకు వచ్చేవి. ఆలయ నిర్వహకులుగా పనిచేస్తున్న వారు గోవుల కోసం ఏర్పాటు కూడా చేశారు.

**కొండ దిగుతున్న గోవులు...**కలిగిరి కొండకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో కొండపై ఎక్కడ పశుగ్రాసము లేకపోయింది. దీంతో పశువులు పశుగ్రాసం కోసం గ్రామాల వైపు పరుగులు తీస్తున్నాయి. గడ్డి కోసం కొండ దిగుతున్న పశువులు తిరిగి కొండ ఎక్కుతూ ఉన్నాయా...? లేదా అన్న సందేహం భక్తులు నెలకొంది. కొందరు స్వార్ధపరులు రాత్రి సమయాల్లో గోవులను అపహరిస్తున్నారని సందేహం భక్తుల్లో ఉంది.

**దాతలే ఆదుకోవాలి..**ఏటా వేసవిలో కలిగిరి కొండపై ఉన్న గోవులకు పశుగ్రాసం కొరత తప్పడం లేదు. అప్పుడప్పుడు దాతలు పశువులకు ఎండి గడ్డి వితరణగా ఇస్తున్నారు. ఈ గడ్డిని గోవులు ఒకటి రెండు రోజుల్లోనే తినేస్తున్నాయి. మిగిలిన రోజులు ఆకలితో అలమటించే వలసిందే. ఈ పరిస్థితి ప్రతి వేసవిలో నెలకొంటున్న అధికారులు మాత్రం ముందస్తు చర్యలు చేపట్టడం లేదు. ఆలయానికి వచ్చే ఆదాయం ఆశించే దేవాదాయశాఖ అధికారులు స్వామివారి గోవులు గోడు పట్టించుకోకపోవడంతో సర్వత్రా విమర్శ వినబడుతున్నాయి.

**వెంకన్న గోవులకు రక్షణ ఏది...**శ్రీదేవి భూదేవి సమేత కలిగిరి వెంకన్న స్వామి గోవులకు రక్షణ కరువైందని కలికిరి కొండ పరిసర ప్రాంతం భక్తులు వాపోతున్నారు. గతంలో కలిగిరి కొండపై ఉన్న ఆవులను గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయాల్లో పశువులను అపహరించి కలబరాలకు తరలిస్తున్నారని విషయం కూడా అధికారుల దృష్టికి వచ్చిన ఏ ఒక్కరు కూడా పట్టించకపోవడం తో పలు విమర్శలకు తావిస్తోంది. గతంలో గుర్తు తెలియని వ్యక్తులు కలిగిరి వెంకన్న గోవును అపహరించి పూలను తరలిస్తూ ఉండగా అడ్డుకున్న గ్రామస్తులు వెంకన్న గోవులను కాపాడారు .అయితే దేవాలయాల నా ఆలన పాలన టీటీడీ దేవస్థానం విలీనంతో కొండపై అభివృద్ధి పనులు జరుగుతున్నాయి కానీ గోవుల పరిస్థితి ఎవరు పట్టించుకుంటున్నారు అంటూ స్వామి వారి భక్తులను ప్రశ్నిస్తున్నారు...? వెంకన్న గోవులకు రక్షణ కరువు అయిందని కావున ఈ గోవులను దొంగలు అపహరిస్తున్నారని, సనం వారు ఈ గోవులకు రక్షణ కల్పించాలంటూ పలువురు స్వామి వారి భక్తులు కోరుతున్నారు.

**స్వామివారి అభిషేకానికి క్షీరం కరువు..** గతంలో కలిగిరి వెంకన్నకు భక్తులు స్వామి వారి కానుక సమర్పించిన గోవు పాలును స్వామివారి అభిషేకానికి వినియోగి ంచేవారు. అయితే పశువులు పశుగ్రాసం కోసం కొండ దిగి వచ్చేయడంతో స్వామి వారి అభిషేకానికి పాల కొరత ఏర్పడింది. అభిషేకానికి అవసరమైన పాలు సేకరణకు కష్టమైందని ఆలయ ప్రధాన అర్చకులు ఆర్ వాసుదేవ చార్య శర్మ చెబుతున్నారు. ఇప్పటికైనా దేవాదాయ శాఖ జిల్లా యంత్రాంగం కలిగిరి కొండ గోవుల పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కోరారు.

## పాఠశాలకు కుర్చీలు వితరణ


కుర్చీలను అందచేస్తున్న దృశ్యం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**వెదురుకుప్పం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలకు వెదురు కుప్పం ఎంపీటీసీ రాధిక పురంధర్ రెడ్డి 10000 రూపాయలు విలువ గల కుర్చీలను వితరణ గా బుధవారం అందజేశారు. పాఠశాలల్లో విద్యార్థుల సౌలభ్యం కోసం వితరణ అందించిన దాతలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అధ్యాపకులు అభినందించారు.

### మీ కంటి ముందే అభ్యర్థి

## ఇంటి ముందే అభివృద్ధి

**కుప్పం, మేజర్‌న్యూస్ :** పట్టణంలో చేపట్టిన అభివృద్ధిని చూసి, వైఎస్సార్సీపీ పార్టీకి ఓటు వేయాలని కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ పేర్కొన్నారు.కుప్పం మున్సిపాలిటీలోని 1 వ వార్డు సామగుట్టపల్లిలో బుదవారం వైస్సార్సీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమంను ప్రారంబించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ మీ కంటి ముందే అభ్యర్థి, ఇంటి ముందే అభివృద్ధి ఉందన్నారు. తనకు ఒక్క అవకాశం ఇచ్చి కుప్పం ఎమ్మెల్యే గా గెలిపించాలని అభ్యర్థించారు. కుప్పం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అన్నారు. ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటూ మీ కంటి ముందే ఉండి, ఇంటి ముందే అభివృద్ధి చేసి చూపిస్తాను అన్నారు.ఎమ్మెల్సీ భరత్, ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గమ్మ, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, వైస్ చైర్మ న్లు, మునుస్వామి, హఫీస్ మరియు వైసీపీ కౌన్సిలర్లు, నా యకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

# అభివృద్ధి పనులన్నీ వైయస్సార్ పాలనలోనే

### ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి


ప్రారంభోత్సవ దృశ్యం

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్)...**వైయస్సార్ పార్టీ పాలనలోనే రాష్ట్ర అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణస్వామి అన్నారు. కార్వేటి నగరం మండలం 57 కోట్లతో నిధుల వ్యాయంతో నిర్మించిన నాడు నేడు పాఠశాలల అభివృద్ధి పనులను ఆయన బుధవారం ప్రారంభించారు. మండలంలో సురేంద్ర నగరం యూపీ పాఠశాల, డియంపురం ఉన్నత పాఠశాల, ఎల్ ఆర్ పేట, గోపిశెట్టిపల్లి దళితవాడ, ఈదువారిపల్లి, కొల్లాగుంట ప్రాథమికోన్నత పాఠశాల, గంగమాంబాపురం ప్రాథమిక పాఠశాల, కత్తెరపల్లి ప్రాథమిక పాఠశాల, ఎన్ ఆర్ కండిగ ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధి పనులు ప్రారంభించారు. కార్వేటి నగరంలో విద్యుత్ శాఖ భవనం 75 లక్షలతో నిర్మించిన ఏ డి ఈ, ఏఈ ఈవీఆర్వో, నూ తన భవనాన్ని ప్రారంభించారు. స్థానిక వేణుగోపా లస్వామి ఆలయం వద్ద సచివాలయం బవనం 33 లక్షలు, రైతు భరోసా కేంద్రం ప్రారంభించి, చారిత్రాత్మకమైన లక్ష్మీమహా లను పురావస్తు శాఖకు అప్పగించడం, డిగ్రీ కళాశాలలో అ దనపు భవనాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజక వర్గ ంలో 300 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన పే ర్కొన్నారు. వైయస్సార్ పాలన లోనే నియోజకవర్గాన్ని ఉన్న కార్వేటి నగరం పంచాయతీని దత్తత తీసుకొని అన్ని విధాల అభివృద్ధి చేసిన మన్నారు. స్కంద పుష్కరిలో నిరాడ మండ ఎం, సుబ్రమణ్య స్వామి ఆలయం ఎండో మెంట్లో చేర్చి ఆలయాభివృద్ధి పనులు, ప్రాథమిక ఆరో గ్య కేంద్రం యాబై పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయ డం, దీనికి సంబ ంధించి భవనాలు పనులు చురుగ్గా పనులు జరుగుతుం దన్నారు. ఆలయాల అభివృద్ధి చే యడం, 14 ఆలయా లను నూతనంగా భవనాలు నిర్మి ంచడం, రానున్న ఎన్నికల్లో తమ కుమార్తె కృపా లక్ష్మి ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించి సూచిం చారు. సంక్షేమ ఫలాలు ప్రజలకు తిరిగి కావాలంటే జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయాలని కోరారు. డిఎం పురం ఉన్నత పాఠశాలలో రోడ్లు నిర్మిం చాలని ఉపాధ్యాయులు అడగడంతో, వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని ఇంజనీరింగ్ సిబ్బంది సూచించారు. అన ంతరం పాఠశాలలో ప్రారంభోత్సవాలకు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణస్వామి, ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి, మండల కన్వీనర్ శేఖర్ రాజు, ఎంపీపీ లతా బాలాజీ, మండల కో ఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దన శేఖర్ యాదవ్, శ్రీనివా సులు, దేశమ్మ, మురుగయ్య, సర్పంచులు పెరియ సామి, చిన్న, గుణవతి, తులసి, కృష్ణ యాదవ్ కరుణ శ్రీ, పవన్ కుమార్, నవీన, ధనంజయ వర్మ, కృష్ణాపురం మాజీ జలాశయం అ ధ్యక్షులు చందు రాజు, తుడా కృష్ణారెడ్డి, మాజీ మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు కృష్ణ యాదవ్, విద్యుత్ శాఖ సీఎం డి సంతోష్ రావు, ఎస్సీ కృష్ణారెడ్డి, డీ చిన్న రెడ్డప్ప, ఏ డి ఈ నాగరాజు, మండల విద్యాశాఖ అధికారి మనోజ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సిఆర్పిలు, సచివా లయ సిబ్బంది, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు


విద్యార్థినులతో మాట్లాడుతున్న డిప్యూటీ సీయం

## మీ కోసం.. మీ మోహిత్..

# అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా.. సంక్షేమం కొనసాగిస్తా..

### - నిరంతరం ప్రజా సేవకు సంకల్పిస్తా

### - తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తోందని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ కులం, మతం, జాతి, పార్టీలు చూడకుండా సంక్షేమ పథకాల లబ్ధి అందిస్తున్నట్లు తెలియజేశారు. అభివృద్ధిని మరింత పరుగులు పెట్టిస్తా.. సంక్షేమ పథకాలను నిర్విఘ్నంగా కొనసాగించేందుకు మీ కోసం.. మీ మోహిత్ గా అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. బుధవారం తిరుపతి రూరల్ మండలంలోని పలు పంచాయతీలలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేతుల మీదుగా అట్టహాసంగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల పండుగ సాగింది. బ్రాహ్మణ పట్టు, పాడిపేట, ముళ్ళపూడి, తిరుచానూరు, పద్మావతీ పురం, శ్రీనివాసపురం, సాయి నగర్, ఓటేరు, కుంట్రపాకం, తనపల్లి, వేదాంత పురం, చిగురువాడ, కే.సి.పేట, దుర్గ సముద్రం, అవిలాల పంచాయతీలలో పలు అభివృద్ధి పనులను తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు. ప్రతి పంచాయతీలో పండుగ వాతావరణం నెలకొంది.. ప్రజల నుంచి పార్టీ శ్రేణులు నుంచి తుడా ఛైర్మెన్‌కు ఘనంగా స్వాగతం లభించింది. పూలమాలలు, శాలువాలతో సత్కారాలు, హారతులు పట్టి ఆత్మీయతను కనబరిచారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పద్మావతీపురంలో రూ.26 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఇక్కడ మొక్క నాటి నీరు పోశారు. ముళ్ల పూడిలో రూ.30 లక్షల సీసీ రోడ్డుకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధి కొనసాగేందుకు వైఎస్‌ఆర్సీపీ ప్రభుత్వాన్ని, సీఎం జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ఎన్నుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కుటుంబ



సభ్యులుగా భావించి చంద్రగిరి నియోజకవర్గంలో చేపట్టే పాలన కొనసాగేందుకు ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఆదరించి ఆశీర్వదించండి.. అంటూ ప్రజలను కోరారు. ఏ ప్రభుత్వంలో జరగనంత అభివృద్ధి జగనన్న ప్రభుత్వంలో చోటుచేసుకుందన్నారు.

**అభివృద్ధి పనులు ప్రారంభోత్సవ పండుగ..**

బ్రాహ్మణ పట్టు పంచాయతీలో రూ.6 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు. రూ.15 లక్షలు బీటీ రోడ్డు, రూ. 22 లక్షలు, రూ.35 లక్షలు సీసీ రోడ్డుతో పాటు రూ.7 లక్షలతో ఏర్పాటు చేసిన మెటల్ రోడ్డులను ప్రారంభించారు.. పాడిపేట పంచాయతీలో రూ.6.58 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా, ఇందిరమ్మ హౌసింగ్ కాలనీలో రూ.21.50 లక్షలతో నిర్మించిన సమావేశ మందిరాన్ని ప్రారంభించారు. శ్రీనివాసపురం పంచాయతీలో రూ.3.37 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు. రూ. 40 లక్షలతో తీర్చిదిద్దిన పార్కు ను, రూ.రూ.1.20 కోట్లతో సీసీ రోడ్లు, రూ.7.01 లక్షలతో యోగా ధ్యాన మందిరాన్ని మోహిత్ రెడ్డి ప్రారంభించారు. పద్మావతీ పురం పంచాయతీలో రూ.5 కోట్ల నిధులతో అభివృద్ధి పనులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రచ్చ బండ, ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఓటేరు పంచాయతీలో రూ.6.59 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. కుంట్రపాకం పంచాయతీలో రూ.3 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యశోద, వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు హేమాద్రి రెడ్డి, ఎంపీటీసీ ఎక్స్ అఫిషియో సభ్యులు షేక్ హసీనా, ఆయా పంచాయతీల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

### - డిఆర్ఓ పుల్లయ్య



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికలు 2024ను ప్రశాంతంగా వాతావరణంలో నిర్వ హించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య పేర్కొన్నారు.బుధవారం జిల్లా సచివాలయంలోని డిఆర్ఓ ఛాంబర్ వద్ద గల సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతి నిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ త్వరలో సార్వత్రిక ఎన్నికలు 2024కు నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఓటర్ ఎన్రో ల్మెంట్, పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన, పోలింగ్ కేం ద్రాల మార్పు ఇతర సంబంధిత అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు 2024 లకు సంబంధించి నోటిఫికేషన్ త్వరలో రానున్న నేపథ్యంలో జిల్లాలో ప్రశాంత వాతావరణం లో ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈవీఎంల వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతున్నదని, పోలింగ్ కేంద్రాలలో కనీస వసతుల కల్పనకు అన్ని చర్యలు చేపట్టామని, మైనర్ రిపేర్లు ఉన్నచోట సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన న్నారు. సరిహద్దు పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ చేస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారిని కొత్త ఓటర్లుగా నమోదు చేసే ప్రక్రియజరుగుతున్నదనన్నారు. కొత్త ఓటరుగా నమోదు చేసే విషయంలో క్షేత్రస్థాయిలో పరిశీలించి క్లెయిమ్స్ ను నిర్ణీత గడువు లోపల పరిష్కరించడం జరుగుతున్నదన్నారు. అర్హత గల ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేసేందుకు స్వీప్ ఆక్టివిటీస్‌ని ముమ్మరంగా నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి పిఓలు, ఏపీఓలకు జిల్లా స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను నేటి నుండి నిర్వహిస్తారని, ఈనెల 16 వరకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చిన వెంటనే వివిధ రాజకీయ పార్టీల వారు ఏర్పాటు చేసిన బ్యానర్లు కటౌట్లను తొలగించడం జరుగుతుందని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సంబంధిత రాజకీయ పార్టీలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చిన వెంటనే జిల్లా యంత్రాంగం తొలగించడానికి మునుపే ముందస్తుగా వాటిని తొలగించే విషయంలో సహకరించాలని తెలిపారు. పోలింగ్ ఏజెంట్ల నియామకం నకు సంబంధించి ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటించాలని తెలిపారు. మోడల్ కూడా కండక్ట్, ఇతర ఎన్నికలకు సంబంధించిన అంశాలపై పూర్తి సమాచారము సీఈఓ ఆంధ్ర వెబ్సైట్ నందు అందుబాటులో ఉంటుందన్నారు.ఈ సందర్భంగా చిత్తూరు జిల్లాకు గల అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టల వద్ద కేంద్ర బలగాలను ఏర్పాటు చేయాలని ,అక్రమ మద్యం రవాణాను అరికట్టాలని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చిన వెంటనే వివిధ రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసిన బ్యానర్లు, కటౌట్లు, ఫ్లెక్సీలు తొలగింపు విషయంలో సమన్యాయం పాటించాలని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు డిఆర్ఓ దృష్టికి తీసుకొని రాగా ఈ అంశాలన్నింటినీ జిల్లా కలెక్టర్ వారికి నివేదించి చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులైన బీఎస్పీ భాస్కర్,బిజెపి అట్లూరి శ్రీనివాస్,సిపిఐ వి. గంగ రాజు, కాంగ్రెస్ పరదేశి, టిడిపి. సురేంద్ర కుమార్,వై ఎస్ ఆర్ ఉదయ్ కుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కొత్త కార్యక్రమానికి పులివర్తి నాని శ్రీకారం...

# మన పల్లెకు మన పులివర్తి నాని

### - తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా తెలుగుదేశంపార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. "మన పల్లెకు మన పులివర్తి నాని" కార్యక్రమం ద్వారా బుధవారం పల్లెబాట పట్టారు పులివర్తి నాని...యర్రావారిపాళెం మండలం, ఉస్తికాయల పెంట, యల్లమంద, కోటకాడపల్లి, విఆర్ అగ్రహారం, కూరపర్తి వారిపల్లె పంచాయతీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ జనసేన బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. డప్పుల మోత, బాణాసంచా, మంగళ వాయిద్యాలతో పల్లెలు మార్మోగాయి. ఊరు వాడ పసుపు జెండాలతో రెపరెపలాడింది. తెలుగు తమ్ముళ్లలో ఉత్సాహం ఉప్పొంగింది. మొదట ఉస్తికాయలపెంట గ్రామం నుంచి ప్రతిపల్లెలోని ప్రజలతో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యర్రావారిపాళెం మండలంలోని ప్రతి పంచాయతీ సమస్యలు పరిష్కారం నా బాధ్యత అని పులివర్తి నాని అన్నారు. ముస్లిమ్స్ కి షాదీ మహల్ నిర్మాణం, పశు వైద్యశాలను ఏర్పాటు చేసి పాడి పరిశ్రమను అభివృద్ధి చేయడం, గ్రామానికి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం, రోడ్డు లేని గ్రామానికి రోడ్లు వేయడం, యువతీయువకులకు, మహిళలకు స్వయం ఉపాధి కల్పన, రైతులకు ఉపయోగపడేలా కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం వంటి కార్యక్రమాలు నా ముందున్న లక్ష్యమన్నారు. అలాగే





ప్రతి గ్రామంలో డ్రైనేజ్ వ్యవస్థ బాగుచేయించడం, ప్రతి ఇంటికి త్రాగు నీరు అందించడం, ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయించడం, తలకోన బ్యాక్ వాటర్‌ను కాలువ ద్వారా ప్రతి చెరువుకి అనుసంధానం చేయడం, భాకరాపేట నుండి యల్లమంద వరకు డబల్ రోడ్డు నిర్మాణాలకు హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో పదివేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి మండలాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడం, ఆరు మండలాల రైతుల సమస్యలను పరిష్కరించడం, డీకేటి భూములను రెగ్యులరైజ్ చేయడం, ఆరు మండలాల్లో దెబ్బతిన్న ప్రధాన రహదారుల్ని బాగు చేయడం, పర్యాటక కేంద్రంగా రాయలచెరువు, తలకోన ను అభివృద్ధి చేస్తానన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి హామీ ఇచ్చి అమలు చేయలేక పోయిన అర్లపెంట ప్రాజెక్టును పూర్తి చేస్తానని స్పష్టం చేశారు. ప్రతి పల్లె నుంచి భారీగా తెలుగుదేశం పార్టీలోకి వైసీపీ నాయకులు వచ్చి చేరారు. పులివర్తి నాని కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా కూరపర్తి వారి పల్లి పంచాయతీ అంబేద్కర్ కాలనీలో బస చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టిద్దాం

### - చిలకలూరి పేటలో జరిగే సభను జయప్రదం చేయండి

### - టిడిపి నాయకులు పిలుపు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఈనెల 17న చిలకలూరిపేటలో జరిగే బహిరంగ సభకు చిత్తూరు జిల్లానుంచి, లక్షలాదిగా తరలివచ్చి చరిత్రని సృష్టించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక చిత్తూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ నాయకులు మాట్లాడుతూ కనివిరీయని రీతిలో జరిగే ఎటువంటి సభకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ , తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ , ఇతర పెద్దలు హాజరవుతున్న ఈ మహాసభలో లక్షలాదిగా ప్రజలు తరలిరావాలని ఐదు సంవత్సరాలు ఈ రాష్ట్రంలో జరిగినటువంటి నరహంతక పాలనకి చెరమ గీతం పాడాలని జగన్ మోహన్ రెడ్డి ఎన్ని అవాంతరాలు ఎన్ని ఇబ్బందులు సృష్టించిన జనతా రంగం లాగా జనం తరలిరావాలి చరిత్ర సృష్టించాలి అని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, మండల పార్టీ కార్యదర్శి మధు యాదవ్ ,నియోజకవర్గ తెలుగు రైతు కార్యదర్శి బాబు నాయుడు, పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

## అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోండి



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలోని చావాలి లింగమ నాయుడుపల్లిలో మంగళవారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. సుమారుగా రెండు లక్షలుకు పైగా ఆస్తి నష్టం జరిగినట్టు బాధితులు పోలమ్మ తెలిపారు. ఈ ప్రమాదంలో వినోద్ సర్టిఫికెట్‌లు, నగదు, వస్తువులు, దుస్తులు అగ్నికి అహుతి అయినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. హౌసింగ్ మంజూరుచేసి ఉంటే తమకు ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదని బాధితురాలు పోలమ్మ అన్నారు.ఇటీవల జరిగిన ఆసరా కార్యక్రమం నందు హాజరైన ఎంపీ గురుమూర్తిని కూడా పోలమ్మ నిలదీశారు. అధికారులు వచ్చి చూసి వెళ్లారని,తమకు ప్రభుత్వం నుండి సహాయం ఇప్పించి ఆదుకోవాలి అని పోలమ్మ, ఆమె కుటుంబసభ్యులు కోరారు.

## శ్రీ లక్ష్మీనరసింహ విద్యాసంస్థల్లో పండ్ల దినోత్సవం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం పంచాయతీలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ విద్యాసంస్థల్లో జాతీయ పండ్ల దినోత్సవం సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పండ్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు దిలీప్ కుమార్, ధనంజయ రెడ్డి, బ్యాంక్ మేనేజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్యోదయ యోజనకు ఆన్లైన్ దరఖాస్తులు



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన (సోలార్ విద్యుత్) కొఱకు ఫోన్ ద్వారా ఆన్లైన్‌లో నమోదు చేసుకుంటున్న ఇందిరానగర్ పంచాయతీ, పద్మావతి పురం లో నివసిస్తున్న ఓడూరు పట్టాభిరెడ్డి ఆన్లైన్ లో నమోదు చేసుకున్నారు.బీజేపీ మండల అధ్యక్షుడు వేలూరు పురుషోత్తం ముదిరాజ్ దగ్గరుండి ఆన్లైన్‌లో నమోదు చేయించారు. ఆన్లైన్‌లో ఎలా చేయాలో కామన్ సర్వీస్ సెంటర్ వివిఎల్ ఈ ఎలియేజర్ పల్లిపట్టు తెలియజేశారు.

## ముగిసిన అభిషేక పండుగలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** స్థానిక బీసీ కాలనీలో వద్ద వెలసిన బేతేలు షారోన్ చర్చ్ 20వ అభిషేక పండుగ బుధవారం రాత్రి అభిషేక పండుగ వైభవంగా ముగిసింది, ఈ అభిషేక పండుగను యెహోవా యీరే టెంపుల్ వ్యవస్థాపకులు నంద్యాల నుంచి పేగులు జాషువా, చెన్నై చెందిన థామస్ చాకో, మాట్లాడుతూ దేవుని యొక్క వాక్యాలను వివరించారు. దేవుని యొక్క కీర్తిని వివరించి దేవుని మహిమలను వివరించారు. స్వస్థత కు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అభిషేక పండుగలో పాల్గొన్న వారందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఆశీర్వాదం, మోసెస్ బాలన్, బాబు, వివిధ ప్రాంతాల నుంచి విశ్వాసకులు పాస్టర్లు పాల్గొన్నారు. విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. అనంతరం పండుగలు పాల్గొ న్న అతిథికి విశ్వాసకులు ఘనంగా సన్మానించారు. స్థానిక మాజీ తిరుమలనాథ్ సన్మానించారు. వారపు సంతలో అభిషేక పండుగకు అనుమతి ఇచ్చిన స్థానిక సర్పంచ్ ధనంజయవర్మకు, ఎంపీపీ లతా బాలాజీ, పంచాయతీ కార్యదర్శి మణి, స్థానిక పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జగనన్న భూ హక్కు పత్రాలను సద్వినియోగం చేసుకోవాలి-జడ్పిటిసి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** జగనన్న భూ హక్కు పత్రాలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి సభ్యులు చలం పాలెం సుకుమార్ కోరారు. బుధవారం మండలంలోని బ్రాహ్మణపల్లి రెవిన్యూ పరిధిలో 368 మంది లబ్ధిదారులకు వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకం ద్వారా పత్రాలను అందజేశారు. భూముల రీ సర్వే ద్వారా లబ్ధిదారులకు భూ పత్రాలను అందజేయడం సంతోషదాయకమని ఆయన అన్నారు. అనంతరం జగనన్న లేఔట్‌లో ఇంటి పట్టాలను పొందిన 11 మందిలబ్ధి దారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు కార్యక్రమంలో గృహసారధుల మండల కన్వీనర్ బట్టే సుబ్రహ్మణ్యం, వీఆర్వో ధన శేఖర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు భూహక్కు పత్రాలను పంపిణీ చేస్తున్న జడ్పిటిసి

# వైఎస్సార్ చేయూతతో పేద మహిళల ఆర్థిక స్వావలంబన

### - తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
### - 4వ విడత వైఎస్సార్ చేయూత
### రూ.2.69 కోట్ల చెక్కు పంపిణీ

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** పేద మహిళల ఆర్థిక స్వావలంబనకు వైఎస్సార్ చేయూత దోహదం చేస్తోందని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎర్రవారిపాలెం మండలం.. చెరుకువారి పల్లిలో వైఎస్సార్ చేయూత 4వ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోహిత్ రెడ్డి విచ్చేశారు. మహిళలకు రూ. 2.69 కోట్ల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ చేయుత పథకం ద్వారా పేద మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నారని తెలిపారు. మహిళలు తమకు నచ్చిన వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్నారని కొనియాడారు. నిబద్ధత, క్రమశిక్షణతో కూడిన ఆర్థిక పరిపుష్టి సాధిస్తున్నారని, తద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని వివరించారు. స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు సీఎం జగనన్న ప్రభుత్వం చొరవతో అభివృద్ధి దిశగా పురోగమిస్తున్నారని వెల్లడించారు. 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వయసు ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల మహిళలకి ఆర్థిక వెసులుబాటు కలిగించే ఉద్దేశంతో వైఎస్సార్ చేయూత పథకం అమలు చేస్తున్నట్లు తెలియజేశారు.



**పాల శీతలీకరణ కేంద్రం ప్రారంభం...**

చెరుకువారి పల్లిలో నిర్మాణం పూర్తి చేసుకున్న పాల శీతలీకరణ కేంద్రంను తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు. పాల ఉత్పత్తిని పెంపొందించి పాడిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రైతులకు పాల శీతలీకరణ కేంద్రంను అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు. పాడి రైతులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిఓ లక్ష్మీ, డివిజన్ పార్టీ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, ఎంపీటీసీ సునీల్, మండల అధ్యక్షుడు నాగార్జున రెడ్డి, ఎంపీపీ చెంగల్ రెడ్డి, రాజా రెడ్డి, సచివాలయం కన్వీనర్ సిద్ధరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ కుటుంబానికి సిపాయి భరోసా

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని వేడాం పంచాయితీలో వేడాం పెద్ద మిట్ట కండ్రిగలో నివాసం ఉంటున్న గోపాల్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు.వారి కుటుంబాన్ని రష్ అధినేత ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం పరామర్శించి సిపాయి భరోసా కింద 42 రకాల నిత్యవసర వస్తువులు అందజేసి వారి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... పేదల కుటుంబంలోని పెద్ద దిక్కు కోల్పోయిన వారికి అండగా ఉండేందుకు సిపాయి భరోసా అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు 99 శాతం నెరవేర్చారని ,గతంలో ఎంతో మంది ముఖ్యమంత్రులు ఎన్నికలప్పుడు చెప్పిన హామీలు నెరవేర్చిన పరిస్థితి లేదన్నారు. జగనన్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారన్నారు. అదేవిధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్న వల్లే నియోజకవర్గ అభివృద్ధి జరిగిందని, గతంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా మదన్న ప్రజలను అన్ని విధాల ఆదుకుంటున్నారని , మళ్ళీ రాష్ట్రంలో జగన్నను నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా మదన్నను గెలిపించుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నియోజకవర్గ ప్రజలను ఈ కార్యక్రమంలో రత్నం రెడ్డి,బాలాజీ ప్రసాద్ రెడ్డి, పేరుమల్ రెడ్డి, కిట్టు మేస్త్రి, శివ, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయి

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** విద్యుతో పాటు క్రీడలకు కూడా GEMS స్కూల్ ప్రాధాన్యత ఇస్తుందని క్రీడల వల్ల మానసిక శారీరక ఉల్లాసం పెరుగుతుందని స్కూల్ ప్రిన్సిపాల్ శివకుమార్ రెడ్డి వెల్లడించారు. గూడూరు పట్టణంలో GEMS స్కూల్ వార్షికోత్సవ స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించారు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు చంద్రశేఖర్ క్రీడలను ప్రారంభించారు ఉత్సాహంగా క్రీడా పోటీలు జరిగాయి. GEMS స్కూల్ ప్రిన్సిపాల్ శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు వాడడం వల్ల మానసిక శారీరక ఉల్లాసం పెరుగుతుందని, GEMS స్కూల్ విద్యాతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు కార్యక్రమంలోకమలాకర్ ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న సీట్లకు ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానం



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** 2024 - 2025 విద్యా సంవత్సరా నికిగాను కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ప్రవేశాల కు రాష్ట్ర పథక సందాలకుల, ఆంధ్ర ప్రదేశ్, అమరావతి వారి ఆదేశముల ప్రకా రం 6 , 11వ తరగతుల్లో కొత్తగా ప్రవేశం కొరకు, 7 8, 9వ తరగ తిలో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎక్స్ అఫిషియో కో ఆర్డినేటర్ సమగ్ర శిక్ష, తిరుపతి జిల్లా విద్యాశా ఖాధికారి శేఖర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మార్చి 12 నుండి ఏప్రిల్ 11 వరకు ఆన్ లైన్ దరఖా స్తులు స్వీకరించనున్నారన్నారు. సమగ్ర శిక్ష కార్యాలయంలో అధికా రులు పరిశీలించి అర్హులను గుర్తిస్తారనీ. ఎంపికైన బాలికలకు చరవా నిలో సమాచారం అందిస్తారని తెలిపారు.. తిరుపతి జిల్లా పరిధిలో ఉన్న 5 కేజీబీవీలో 6, 11 తరగతిలో ప్రవేశాలతో పాటు 7,8,9 తరగ తుల్లో ఖాళీలను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అనాథలు, బడి బయ ట ఉన్న బాలికలు, డ్రాపౌట్లు, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ ,మైనారిటీలు, వలస కార్మికులు, తల్లిదండ్రుల్లో ఒకరే ఉన్న వారు అర్హులన్నారు. వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూపాయలు 1.20 లక్షలు పట్టణ ప్రాంతాల్లో 1.40 లక్షలు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చునని. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను మాత్రమే అడ్మిషన్ కోసం పరిగణిస్తామని తెలియజేశారు. దరఖాస్తులను వెబ్ సైట్ ద్వారా పొందవచ్చునని మరిన్ని వివరాలకు ఆర్టీఈ టోల్ ఫ్రీ నెంబర్ 1800 4258599 నెంబర్ ను సంప్రదించవచ్చు అన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసిజ్ ద్వారా సమాచారం అందుతుందని ఆయన తెలియజేశారు.

## నాయుడుపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష



**నాయుడుపేట మేజర్ న్యూస్:** పట్టణంలోని డాక్టర్ వైయస్సార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గిండివారితోట సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ సాధు శాంతి, 16 వార్డ్ ఇంచార్జ్ కన్మణి, సచివాలయ కన్వీనర్ సాధు మోహన్ కృష్ణ డాక్టర్లు,సచివాలయ అడ్మిన్, సచివాలయ సిబ్బంది ఏఎన్ఎం ఆశ వర్కర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాదు శాంతి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వల్ల పేద ప్రజలకు కలుగు ప్రయోజనాలను వివరించారు.

## అందరికీ అందుబాటులో ప్రకృతి వ్యవసాయ ఆహార ఉత్పత్తులు

రామచంద్రపురం, మేజర్‌న్యూస్: మండల ప్రజలకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగు చేసిన ఆహార ఉత్పత్తులను అందుబాటులో ఉంచాలని ఆలోచనతో మండలంలోని సి రామాపురంలో నాబార్డ్ సౌజన్యంతో నారీ స్వచ్ఛంద సంస్థ ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఆ సంస్థ కార్యదర్శి రజిని అన్నారు. బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన నారి రూరల్ మార్ట్‌ని నాబార్డు జిల్లా అభివృద్ధి మేనేజర్ సి.సునీల్, ప్రకృతి వ్యవసాయ శాఖ డిపిఎం షణ్ముగం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు స్వస్తిపలికి సేంద్రియ వ్యవసాయ పద్ధతులతో సాగుచేసిన పంటలను ఆహారంగా తీసుకోవడం ద్వారా చక్కని ఆరోగ్యంగా ఉండగలమని గుర్తు చేశారు. నారి స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న నాబార్డ్ రూరల్ మార్ట్‌లో లభ్యమయ్యే ప్రకృతి వ్యవసాయ ఆహార ఉత్పత్తులను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవడానికి చక్కగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే నారీ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి నాబార్డు రూరల్ మార్ట్‌లో లభ్యమయ్యే ఆహార ఉత్పత్తులను ఆమె వివరించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ శాఖ అడిషనల్ డీపీఎం పట్టాభిరెడ్డి, ఏపీ మాస్ డైరెక్టర్ వినాయక రెడ్డి, ఏవో స్రవంతి, నారీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, ఎఫ్ పీఓ డైరెక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల సామాజిక తనిఖీ సర్వేపై శిక్షణ తరగతులు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆన్‌లైన్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సమగ్ర శిక్షా రాష్ట్రస్థాయి అధికారిణి శారద, చిత్తూరు జిల్లా సమగ్ర శిక్షా అధికారిణి ఉదయలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రీసోర్స్ పర్సన్స్‌గా బాబురెడ్డి, శశికుమార్ నియమించబడ్డారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు కె.కేశవరెడ్డి ,ఆర్.తిరుమల మండల కార్యాలయ ఎంఐఎస్ వసంత, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా సామాజిక తనిఖీలు పాఠశాల కమిటీ సభ్యుల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి వారి సమక్షంలోనే పాంశాల తనిఖీకి సంబంధించిన ఆప్‌లో ఉన్న ఆరుడొమైన్స్ ఎలా పూర్తిచేయాలో కులంకుషంగా వివరించారు. ప్రధానోపాద్యాయులు జాగ్రత్తగా వీటిని పూర్తిచేయాలని రీసోర్స్ పర్సన్ కోరారు.

## నేడు ఎన్నికల శంఖం పూరించనున్న పెద్దిరెడ్డి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** నియోజక వర్గంలో ఎన్నికల శంఖం పూరిం చడానికి సిద్ధం అవ్వాలని మండల నాయకులకు పిలుపు నిచ్చిన అంజిబాబు. బుధవారం జరిగిన ఒక ప్రవేటు కార్యక్రమంలో ఆంజిబాబు మాట్లాడుతూ పుంగనూరు మండలం హనుమంత రాయునిదిన్నె గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నందు నేడు ఉదయం 9 గంటలకు మంత్రివర్యులు డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రత్యేక పూజలు చేసి రానున్న ఎన్నికలకు వైకాపా తరపున శాసనసభ అభ్యర్థిగా ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారని, మండలంలోని అందరు ప్రజా ప్రతినిధులు,



మాజీ ప్రజా ప్రతినిధులు, మండల,రాష్ట్ర స్థాయి నామినేటెడ్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు వై.యస్సార్ కుటుంబ సభ్యులు, మన పెద్దాయన అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కూరపర్తి అంజిబాబు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు, ఎంపిపి గాజుల రామ్మూర్తి,వైస్ ఎంపిపిలు నరసింహాయాదవ్, సుధాకర్ రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్, బోయకొండ కమిటీ సభ్యులు పవన్, సర్పంచ్ వరుణ్ భరత్ ,హరీష్ రాయల్ ఎంపీటీసీ తొండా శ్రీరాములు,యస్సి సెల్ అధ్యక్షుడు వరదన గోవిందయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు వివేకానంద హైస్కూల్‌లో వీడ్కోలు దినోత్సవం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలోని శ్రీ వివేకానంద పాఠశాలలో నేడు పాఠశాల ప్రాంగణంలో ఉదయం 10:30 గంటలకు 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థినీ, విద్యార్థులు ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించనున్నట్లు కళాశాల కరస్పాండెంట్ ఆషా శంకరప్ప, పాఠశాల ప్రధానఉపాద్యాయలు రామచంద్రుడు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయనీ బృందం తెలిపారు.

## జంగవాండ్లపల్లె పంచాయతీలో పులివర్తి వినీల్ పర్యటన



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం ప్రజల మంచి భవిష్యత్తు కోసం తన తండ్రి పులివర్తి నానిని గెలిపించాలని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ కోరారు. బుధవారం మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన చిన్నగొట్టిగల్లు మండలం, జంగవాండ్లపల్లె పంచాయతీలో పర్యటించారు. ఈ సందర్భంగా జనసేన టీడీపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి వినీల్ ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరించారు. నియోజకవర్గంలో చదువుతున్న యువతీయువకులు ఎక్కువగా ఉన్నారని ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పులివర్తి వినీల్ ఆవేదన వ్యక్తం చేశారు. తల్లితండ్రులకు భారంగా ఉండలేక పక్క రాష్ట్రాలకు వలస పోతున్నారని పేర్కొన్నారు. అక్కడ చాలీచాలని జీతాలతో జీవితాలను నెట్టుకువస్తున్నారని వివరించారు. తల్లితండ్రుల దగ్గర ఉండలేక చాలని జీతాలతో పనిచేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చదువు విలువ తెలిసిన నా తండ్రి పులివర్తి నానికి ఒక్క అవకాశం ఇస్తే ఖచ్చితంగా పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారని చెప్పారు. మహిళలు ఆర్థిక స్వావలంబన కోసం కుప్పం తరహాలో టెక్స్ టైల్స్ ఫ్యాక్టరీ తీసుకువస్తారని అన్నారు.

# మహిళల పక్షపాతి సీఎం జగన్ : కిలివేటి

### - వైభవంగా వైయస్సార్ చేయూత కార్యక్రమం



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళల పక్షపాతని సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య అన్నారు.మండలంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు ఏర్పాటుచేసిన వైయస్సార్ చేయూత నాలుగో విడత కార్యక్రమం ఏపీఎం మునీరాజ ఆధ్వర్యంలో పండగ వాతావరణంవలె నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట నియోజకవర్గం శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం లేని విధంగా ఎప్పుడూ లేనివిధంగా ఎన్నడూ లేని విధంగా మహిళలను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి సీఎం జగన్మోహన్ రెడ్డి అని వారు తెలిపారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకంలో భాగంగా అన్ని సంక్షేమ పథకాల నగదును నేరుగా మహిళల ఖాతాలకే వేస్తున్నారని వారు తెలిపారు. ఇలాంటి సంక్షేమ పథకాలు రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరికి అందాలంటే సీఎం జగన్మోహన్ రెడ్డిని మరో మారు ముఖ్యమంత్రి చేసుకోవాలని వారు పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా చెక్కును అందజేశారు. లబ్ధిదారులు డాన్స్ వేస్తూ సీఎం జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి ఆనందంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి,జడ్పిటిసి సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, వైసీపీ మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం,జేసీఎస్ కన్వీనర్ కరుణం రఘు నాయుడు , వైస్ ఎంపీపీ బెల్లపు వెంకట రాఘవరెడ్డి, వైఎస్ఆర్సిపి మండల ఉపాధ్యక్షులు గంజి మా అత్తయ్య యాదవ్, నాయకులు పివి రమణారెడ్డి , లింగం నాయుడు మధుసూదన్ నాయుడు , ఏల్లు మోహన్, అట్ల కిష్టయ్య , విద్యాసాగర్, అట్ల గోపాల్, సాగి జితేంద్ర, బండి బాలు, మట్టిపాటి చెంగయ్య , శ్రీపురం మునిరాజ, సోషల్ మీడియా సైనికులు వైయస్ఆర్సీపీ కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో జగనన్న రాక్షస పాలనను తరిమికొట్టండి

### - జీడి నెల్లూరు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి థామస్

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అధికార ప్రభుత్వం దోచుకోవడం దాచుకోవడం తప్ప ఏమి అభివృద్ధి చేయలేదంటూ ఇలాంటి ప్రభుత్వాన్ని అధికారం నుండి గద్దధించి తరిమికొట్టాలని మండల మాజీ ఎంపీపీ వీరేపల్లి హరిబాబునాయుడు అన్నారు. బుధవారం మండలంలోని కత్తి రెడ్డి పల్లి పంచాయతీ గంగమ్మ గారి పల్లి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుగా రండి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తామస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర భవిష్యత్తు బాబు షూరిటితోనే సాధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలుగు తమ్ముళ్లు, మహిళలు పల్లెకు హారతితో ఘన స్వాగతం పలికారు. జనసేన పార్టీ నాయకులతో కలిసి పల్లె ఇంటింట కలియ తిరుగుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు షూరిటి పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఆడబిడ్డ కు నెలకు రూ. 1500 రూపాయలు, చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ. 15,000, ప్రతి రైతుకు ఏడాదికి, రూ. 20వేల రూపాయలు, నిరుద్యోగులకు యువగళం నిధి నుంచి నెలకు రూ.3 వేలు, నిరుద్యోగ భృతి, ఇంటింటికి తాగునీటి కులాయి కనెక్షన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పొన్న యుగంధర్తె దేశం పార్టీ మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాదంలో రూ.20వేలు ఆస్తి నష్టం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పట్టణం నుంచి చెడుగుట్లపల్లికి వెళ్లే మార్గంలో బుధవారం జరిగిన అగ్ని ప్రమాదం నందు రూ 20వేలు ఆస్తి నష్టం వాటిల్లిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది పుంగనూరు అగ్నిమాపక కేంద్రం అధికారి సుబ్బరాజు కథనం మేరకు చౌడేపల్లి చెరుగుట్లపల్లి ప్రధాన మార్గంలో దర్గాకు సమీపంలో గల రామచంద్రయ్యకు చెందిన నీలగిరి చింతతోపులకు నిప్పంటుకుంది పుంగనూరు నుంచి అగ్నిమామక సిబ్బంది తరలివచ్చి మంటలను పూర్తిగా అదుపు చేశారు అప్పటికే నీలగిరి చింత చెట్లు కాలిపోయాయి ఈ ప్రమాదంలో రూ 20 వేలకు ఆస్తి నష్టం వాటిల్లిందని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు తెలిపారు ఆకతాయిలు పొగ తాగి ఆర్పకుండా వేయడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని అధికారులు నిర్ధారించారు.



## ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌ను కలిసిన కోట మండల టిడిపి నాయకులు



**కోట, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గం ఇంచార్జ్ తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ను బుధవారం తిరుపతి జిల్లా కోట మండల టిడిపి నాయకులు మారం రెడ్డి శ్రీధర్‌రెడ్డి, వాకా విజయభాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి, వాకా విజయభాస్కర్ రెడ్డి లు ఎమ్మెల్సీ శ్రీకాంత్ తో కుప్పం నియోజకవర్గం, తెలుగుదేశం పార్టీ గురించి పలు విషయాలు చర్చించారు. త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికల్లో కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో కుప్పంలో టిడిపి అత్యధిక మెజారిటీతో గెలుసి అధికారంలోకి రావడం ఖాయమని నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవుతారని భీమా వ్యక్తం చేశారు.

## రాష్ట్ర వై ఎస్ ఆర్ సి పి మైనార్టీ విభాగ కమిటీలో కార్యదర్శిగా అబ్దుల్ గఫూర్.



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల సమీపిస్తున్న వేళ వైఎస్ఆర్సిపి అన్ని విభాగాలలో కమిటీలను పునరుద్ధరిస్తున్న క్రమంలో ఈమేరకు రాష్ట్ర మైనారిటీ విభాగం నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర కమిటీ లో గూడూరు పట్టణానికి చెందిన మైనార్టీ నాయకులు అబ్దుల్ గఫూర్ ను కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా అబ్దుల్ గఫూర్ మాట్లాడుతూ నా పైన నమ్మకంతో మా ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాకు ఈ హోదా ఇవ్వడం పట్ల ఎంతో ఆనందంగా ఉందని, ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అలాగే రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీ సదస్సులో పాల్గొని వైఎస్ఆర్సిపి కి మద్దతు కోసం మరియు వైఎస్ఆర్సిపి విజయం కోసం నా వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

# వాకాడులో మాజీ సీఎం నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి విగ్రహం ఏర్పాటు

## విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి పెద్దిరెడ్డి

**వాకాడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వాకాడులో బుధవారం దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి విగ్రహాన్ని రాష్ట్ర అటవీ శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆవిష్కరించారు. ముందుగా మండల కాంప్లెక్స్ వద్ద గ్రామ సచివాలయం, రైతు భరోసా భవనాలను మంత్రి ప్రారంభించారు. వైకాపా తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తన తండ్రి జనార్దన్ రెడ్డి విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమానికి వేలాది మంది ప్రజలు, కార్యకర్తలతో పాటు, తిరుపతి యం పి గురుమూర్తి, శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, మేరిగ మురళి, నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి, వై కా పా సెంట్రల్ కమిటీ సభ్యులు కొడవలూరు ధనుంజయ రెడ్డి,ఎల్లసిరి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వాకాడులో వైకాపా గూడూరు నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డి, నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి





తిరుపతి జిల్లా వాకాడులో బుధవారం వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గం విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు వాకాడు కు రావడం,తనకు అనేక రకాలుగా స్ఫూర్తి నిచ్చిన ప్రియతమ మాజీ సీఎం నేదురుమల్లి జనార్దన్ రెడ్డి విగ్రహం ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు.రాబోవు ఎన్నికల్లో వేంకటగిరి,గూడూరు వైకాపా అభ్యర్థులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, మేరీగ మురళిలను గెలిపించాలని పెద్దిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు రామ్ కుమార్ రెడ్డి, ఎంపీ గురుమూర్తి, శాసన మండలి సభ్యులు మురళి, బల్లి కళ్యాణ్, కొడవలూరు ధనుంజయ రెడ్డి, ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, జిల్లా పరిశీలకులు ఎం రామ చంద్రరెడ్డి దువ్వూరు అజిత్ రెడ్డి కొడవలూరు దామోదర్ రెడ్డి జడ్పీటీసీ సభ్యులు రౌతు రామ కృష్ణ,పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి,వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలి

## - సీఈఓ ముఖేష్ కుమార్ మీనా



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** విజయవాడ చీఫ్ ఎలక్టోరల్ అదికారి కార్యాలయం నుండి బుధవారం పెండింగ్ ఫామ్‌ల పురోగతి, తొలగింపులు, ఎపిక్ కార్డుల ముద్రణ, పంపిణీ స్థితి, శిక్షణా కార్యక్రమాలు, ఫిర్యాదులు, ప్రతికూల వార్తలు, డిఈఎంపి, జిల్లా కంట్రోల్ రూమ్/సోషల్ మీడియా సెల్ ఏర్పాటు, ఫిర్యాదు నిర్వహణ వ్యవస్థ/నివేదిక నిర్వహణ వ్యవస్థ, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల నుండి జిల్లా నోడల్ అధికారుల నియామకం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పలు నివేదికలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేసి మాట్లాడుతూ జిల్లాల్లో ఎలాంటి హింసాత్మక సంఘటనలు జరగకుండా, రీ పోల్‌కు అవకాశం లేకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిష్పాక్షికంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా గారు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం తిరుపతి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.లక్ష్మీ శ, ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ సంబంధిత ఈఆర్‌ఓలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ బియాండ్ ఎస్‌ఎల్‌ఎకు వెళ్లకుండా త్వరితగతిన నిబంధనల మేరకు పూర్తి చేయాలన్నారు. తిరుపతి జిల్లాలో క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్ పెండింగ్ అంశాల క్లియరెన్స్ నందు మంచి పురోగతి ఉందని తెలుపగా, కలెక్టర్ వివరిస్తూ రోజు వారీగా సమీక్షించుకుని క్లియర్ చేస్తున్నామని తెలిపారు. సిఈఓ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన తేదీ నుండి ఎంసిఎంసి ప్రతిరోజూ వార్తా పత్రికలు, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, మొబైల్ నెట్‌వర్క్, సోషల్ మీడియా మొదలైన వాటి నుండి చెల్లింపు వార్తలు, రాజకీయ ప్రకటనలపై నివేదికను ప్రతి అభ్యర్థికి సంబంధించి ఒక ఫార్మాట్‌లో ఆర్‌ఓ వ్యయ పరిశీలకునికి కాపీతో అకౌంటింగ్ బృందానికి సమర్పించాల్సి ఉంటుందని, షెడ్యూల్ ప్రకటన తేదీ నుండి ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, నోటిఫికేషన్ తేదీ నుండి స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు పని చేయాలని, ఫ్లయింగ్ స్క్వాడ్ వాహనం ఏర్పాటు ఉంటుందని, సరిహద్దు చెక్‌పోస్టులకు ఎస్ఎస్‌టీ ఏర్పాటు, సరిహద్దు చెక్ పోస్ట్‌లతో సహా అన్ని వెబ్‌కాస్టింగ్ సదుపాయం ఉండాలన్నారు. ఎంపీడీఓల నేతృత్వంలో ఎంసీసీ బృందాలు యాక్టివ్‌గా పని చేయాలని, వీడియోగ్రాఫర్ ఉండాలని, సూచించిన ఫార్మాట్‌లో ఉల్లంఘనలపై ప్రతిరోజూ ఆర్‌ఓకి నివేదించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై దిశా నిర్దేశం చేశారు. నగదు లక్ష రూపాయల పైన డ్రా చేసిన, పలువురికి ఒకే అకౌంట్ నుండి లక్ష పైన పంపిన వాటి మానిటరింగ్ ఉంటుందని తెలిపారు. లిక్కర్ స్టాక్ బల్క్ గా నిల్వలు ఉండరాదని, స్టాక్ పర్యవేక్షణ ఉండాలని అన్నారు. వెబ్కాస్టింగ్ ఏర్పాటు, పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది అందరికీ పోస్టల్ బ్యాలెట్ సమన్వయము చేయాలని తెలిపారు. మంగళగిరి రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి అధికారులు విసిలో పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ సిఈఓకి వివరిస్తూ రానున్న సార్వత్రిక ఎన్నికలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో నిష్పాక్షిక నిర్వహణకు అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఈఆర్‌ఓ అదితి సింగ్, అదనపు ఎస్పీ వెంకట్రావు, డిఆర్‌ఓ పెంచల కిషోర్, ఈఆర్‌ఓ లు కిరణ్ కుమార్,రవి శంకర్ రెడ్డి, చంద్రముని, రామ్మోహన్, కలెక్టరేట్ ఎన్నికల తహసిల్దార్ చంద్ర శేఖర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# బోయకొండపై భక్తుల వసతుల కల్పనకు పెద్దపీట

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** శక్తి స్వరూపుని బోయకొండ గంగమ్మ ఆలయానికి తరలివచ్చే భక్తుల మౌలిక వస్తువుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు ఆలయ చైర్మన్ నాగరాజురెడ్డి ఈవో చంద్రమౌళి అన్నారు బుధవారం కొండపై భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయనున్న ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ కోసం స్థలాన్ని పరిశీలించారు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బోయకొండ దినదినాభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ క్రమంలో భాగంగానే ఇటీవల పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి భక్తులకు అంకితం చేసినట్లు వివరించారు. కొండ కింద ఐసిఐసిఐ బ్యాంకు సేవలు వినియోగంలోకి వచ్చాయని, మరిన్ని కార్యక్రమాలకు నాంది పలుకుతున్నట్లు వివరించారు. ఆలయ అధికార సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కాణిపాకం గణనాథుని హుండీ ఆదాయం లెక్కింపు

## రూ:1,13,03,666ల ఆదాయం రాబడి

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయకస్వామివారి హుండీ కానుకలను స్వామివారి ఆస్థాన మండపంలో బుధవారం ఉదయం లెక్కించగా 1,13,03,666 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశులు తెలిపారు. అందులో బంగారు 100 గ్రాములు, వెండి 670 గ్రాములు ,గో సంరక్షణ హుండీ ద్వారా 10,900 రూపాయలు, నిత్య అన్నదాన పథకం ద్వారా 32,666 వేల రూపాయలు, ప్రచార రథం హుండీ ద్వారా రూ.5 ,589లు, యుఎస్ఏ 70, డాలర్లు, కెనడా 210,దాలర్స్, సింగపూర్ 2డాలర్లు, ఇంగ్లాండ్ 20, పౌండ్స్ వంటి ఆదాయం19 రోజులకు వచ్చినట్లు వారు వివరించారు. ఈహుండీ లెక్కింపు కార్యక్రమంలో ఎఈఓలు ఎస్ వి కృష్ణా రెడ్డి, రవీంద్ర బాబు,విద్యాసాగర్ రెడ్డి, ధనంజయ,సూపర్ డెంట్లు,కోదండపాణి, శ్రీధర్ బాబు, ఆలయ సిబ్బంది తోపాటు కాణిపాకం యూనియన్ బ్యాంక్ శాఖ అధికార్లు పాల్గొన్నార ని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్,ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఈవో ఎ. వెంకటేశులు పేర్కొన్నారు.



# కవయిత్రి మొల్లకు కలెక్టర్ ఘన నివాళులు

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** కవయిత్రి మొల్ల జయంతి సందర్భంగా స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నందు బిసి సంక్షేమశాఖవారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీ శ పాల్గొని చిత్రపటానికి పూలమాల సమర్పించి, ఎ లి ఘటించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కవయిత్రి మొల్ల 1440 న కడప జిల్లా గోపవరం గ్రామంలో జన్మించారని అన్నారు. మొల్ల రామాయణాన్ని అతి సులువైన పదాలతో తెలుగులో రాసి తన సరళమైన పదజాలాన్ని ఉపయోగించారని తెలిపారు. మొల్ల రాసిన రామాయణం 'మొల్ల రామాయణం'గా ఎంతో ప్రసిద్ధి చెందింది. రామాయణాన్ని తెలుగులో రాసిన తొలి కవయిత్రిగా పేరు ప్రఖ్యాతలు గాంచింది అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొల్ల జయంతిని ప్రభుత్వ కార్యక్రమంగా జిల్లా స్థాయిలో చేపట్టాలని ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి సి సంక్షేమ అధికారి భాస్కర్ రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.



# నైనార్ శ్రీనివాసులుకు పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు

**తిరుపతిరెవెన్యూ మేజర్‌న్యూస్:** ఏపీ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నైనార్ శ్రీనివాసులు పుట్టినరోజు వేడుకలు కర్నాల వీధిలోని గురుకృపలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీనివాసులు కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. పార్టీలకు అతీతంగా నగరంలోని పలువురు ప్రముఖులు హాజరై శ్రీనివాసులకు శాలువా పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాసులు మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# జగన్‌ను గద్దెదింపేందుకు ప్రజలు సిద్ధం

### గీతాంజలి మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి : తెలుగు యువత డిమాండ్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకుడైన తను అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానుఅని కలకంటారు... కానీ రాష్ట్రంలో రివర్స్ పాలన చేస్తున్న జగన్ ప్రభుత్వం దిగిపోతున్న తరుణంలో నా కల ఇది అంటూ ఫ్లెక్సీలు వేసుకోవడం చూస్తుంటే మతిభ్రమించి వ్యవహరిస్తున్న జగన్ ను గద్దిదింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు విమర్శించారు. బుధవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత భవిష్యత్తును తలకిందులు చేసిన సీఎం జగన్ ను ప్రజలు గద్దె దింపడానికి కలలు కంటున్నారన్నారు. చావులను అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడంలో జగన్మోహన్ రెడ్డికి మించి ఎవరు రారన్నారు. అధికారం కోసం సొంత బాబాయిని హతమార్చినారని, అధికారం వచ్చాక ఆ కేసు విచారణను ఎందుకు కొనసాగించ లేదని ప్రశ్నించారు. ఆనాడు చంద్రబాబు చంపాడని చెప్పిన జగన్, నేడు వివేక హత్య కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ రెడ్డిని ఎందుకు కాపాడాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎంతో పెద్దపెద్ద స్థాయి గల వ్యక్తులను అరెస్టు చేసిన సిబిఐ అవినాష్ రెడ్డిని ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. గీతాంజలి మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పరీక్షలకు వెళ్లే పిల్లలు సైతం జగన్ మోహం చూస్తూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొని ఉందని, ఆయన మోహం చూస్తే చదివింది మర్చి పోతున్నారని ఎద్దేవా చేశారు. కేవలం టిడిపి ప్రచారం వల్లే గీతాంజలి చనిపోయిందని చెబుతున్న అధికార పార్టీ సోషల్ మీడియా వారు అసలు గీతాంజలి రైల్వే స్టేషన్ ఫుటేజీ, వైసిపి సోషల్ మీడియా కార్యాలయం ఫుటేజీలను ఎందుకు బయట పెట్టడం లేదని ప్రశ్నించారు. ఈ మరణాన్ని కూడా ఎన్నికలకు వాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని అనుమానాలు కలుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో టిడిపి బిజెపి జనసేన 163 స్థానాలతో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర నాయకులు ఆర్.పి.శ్రీనివాస్, మధు, తోట వాసు, తెలుగు యువత పార్లమెంట్ ప్రెసిడెంట్ అక్షింతల కృష్ణ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, సందీప్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు

## తిరుపతిని రాజధాని చేయడమే నా లక్ష్యం

### కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ స్పష్టం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...**ఎన్ని అడ్డంకులు ఎదురైనా తిరుపతిని రాజధాని చేయడమే తన లక్ష్యమని మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ బల్లగుద్ది స్పష్టం చేశారు. బుధవారం ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జగన్ చేతగాని అస్థవ్యస్థ పాలనతో ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, రానున్న ఎన్నికల్లో జగన్కు ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. దేశంలో నరేంద్ర మోడీ పాలన చేతకావడం లేదని, బిజెపి మతతత్వ పార్టీ అని విమర్శించారు. మోడీ పాలనతో విసిగిపోయిన ప్రజలు రానున్న ఎన్నికల్లో బిజెపిని ఇంటికి సాగనంపడం ఖాయమని, దేశంలో ప్రజలు కాంగ్రెస్ పాలనను కోరుకుంటున్నారని అది తొందంలోనే నెరవేరు పోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవినీతి అక్రమాలు నుంచి బయటపడడానికి మోడీకి లోంగిపోయారన్నారు. అలాగే ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు కూడా అవినీతి చిట్టా మోడీ చేతిలో ఉందని, అందుచేతనే బాబు మోడీకి సరెండర్ అయ్యారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ఏపీలో జగన్మోహన్ రెడ్డికి, కేంద్రంలో మోడీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. రాష్ట్ర ఎన్నికల్లో ఫ్యాను గుర్తు మీద పోటీ చేసే అభ్యర్థులకు డిపాజిట్లు కూడా గల్లంతవుతాయన్నారు. జగన్మోహన్ రెడ్డి అవినీతి తిమింగలం ప్రజాధనాన్ని దోచేశాడని, పాలన చేతగాక రాష్ట్రాన్ని అప్పుల్లో నెట్టేసిన దుర్మార్గుడు జగన్ అని మండిపడ్డారు. కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని, మే10న తిరుపతి రాజధానిగా శంకుస్థాపన చేసి వెంటనే తిరుపతిని రాజధానిగా చేసి చేరుతామని తెలిపారు. ఈ సమావేశంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు యార్లపల్లి గోపి గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తేజోవతి, జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షురాలు శాంతి యాదవ్, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షురాలు ముని శోభ, షేక్ జావిద్, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

### ప్రభుత్వ భూమి కబ్జాపై

## ఎమ్మెల్సీ కి ఫిర్యాదు



**కుప్పం మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు సామగుట్టపల్లి సమీపంలో ఉన్న కదిరి బండ వద్ద ప్రభుత్వ భూమిని కొంతమంది రాత్రికి రాత్రే చదును చేసి కబ్జాకు పాల్పడ్డారంటూ గ్రామస్తులు బుధవారం టిడిపి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. సర్వే నెంబర్ 29లో సుమారు 80 సెంట్లు ప్రభుత్వ భూమిని గత ప్రభుత్వ హయాంలో పాల డైరీ, సచివాలయం, హైస్కూల్ కోసం కేటాయించారని ఆ భూమిని రాత్రికి రాత్రే కొంతమంది అధికార పార్టీ నేతలు జెసిబి యంత్రాలతో చదును చేసి ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారంటూ ఫిర్యాదుల పేర్కొన్నారు. అధికార పార్టీ నేతల దురాక్రమణ నుండి ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ స్థానికులు విజ్ఞప్తి చేశారు. భూ ఆక్రమణ వ్యవహారంపై ఆర్డీవో తో పాటు కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

**పెళ్లకూరు మేజర్ న్యూస్:** అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల పై స్థానిక ఎస్సై శ్రీకాంత్ స్వాదీనం చేసుకు న్న ట్లు ఎస్సై తెలిపారు. ఆయన తెలిపిన వివ రాల మేరకు మండలంలోని పుల్లూరు కల వకూరు మధ్య ఉన్న స్వర్ణముఖి నది యం దు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని స మాచారం రావడంతో ఎస్సై దాడులు దా డులకు దిగారు. స్వర్ణముఖి నది నందు అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.



# పేదింటి మహిళను పొట్టన పెట్టుకుంది టీడీపీ, జనసేననే

### సోషల్ మీడియా రాబందుల చేతిలో గీతాంజలి బలి...గీతాంజలి ఆత్మకు శాంతి కలగాలని వైసీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :**పేదంటి మహిళ గీతాంజలిని జనసేన టిడిపి పార్టీలు పెట్టుకున్నాయని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం ఎస్వీ యూనివర్సిటీ అధ్యక్షులు మన్నెం ప్రేమ్ కుమార్ ఆరోపించారు. టీడీపీ, జనసేన సోషల్ మీడియా స్వార్థ రాజకీయాలకు బలైన గీతాంజలి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమె మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి తిరుపతి యూనివర్సిటీలో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వీ యూనివర్సిటీ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొని ఖబడ్దార్ టీడీపీ, జనసేన సోషల్ మీడియాలో మూకల్లారా అంటూ గొంతెత్తి నినదించారు. కొవ్వొత్తుల ర్యాలీలో ఎస్ వి యూనివర్సిటీ కన్సల్టెంట్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ ఐ ఎస్ కిషోర్, ఎస్సీ సెల్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బండి నాగరాజు ,వైఎస్ఆర్సిపి యువజన విభాగం పసుపులేటి సురేష్, వినయ్ రాయల్, బలరాం, విద్యార్థి నేతలు ముని, నరేష్, నాగేంద్ర, సాయి, ప్రసన్న, రవి, పవన్ పాల్గొన్నారు.

# ఆర్‌సెట్‌ను పగడ్భందీగా నిర్వహిస్తాం: దేవప్రసాద్ రాజు





**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :**స్థానిక శ్రీవెంకటేశ్వర విద్యాలయం ఆర్ సెట్ ఆఫీసులో బుధవారం ఏపి ఆన్లైన్/టేషన్ ప్రాజెక్ట్ సంస్థతో ఆర్ సెట్ కన్వీనర్ సీనియర్ ప్రొఫెసర్ దేవప్రసాదరాజు సమావేశం అయ్యారు. ఈ సమావేశ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ శేషకుమార్ మాట్లాడుతూ ఏపి ఆన్లైన్ డా టిసిఎస్ ఐయాన్ సంయుక్త ఆధ్వర్యంలో గత 7 సంవత్సరాలుగా ఏపి సెట్స్ ను దిగ్విజయంగా నిర్వహించామన్నారు. ఈ ఏడు కూడా అభ్యర్థులు ఇబ్బందులు లేకుండా ఆర్ సెట్ ను ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ తో నిర్వహిస్తున్నామన్నారు. టీసిఎస్ మేనేజర్ శారద మాట్లాడుతూ హాల్ టికెట్, ఫలితాలు వరకు అన్ని పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ప్రొఫెసర్ రమాశ్రీ, యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది, ఆర్ సెట్ టెక్నికల్ స్టాఫ్ పి.చంద్రశేఖర్, కామేశ్, నాగభూషణం, కిరణ్ పాల్గొన్నారు.

# కొత్త అనుభూతిని కలిగించే చిత్రం గామి

### ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతులు...గామి చిత్రం హీరో విశ్వక్సేన్ వెల్లడి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...**సినిమా చూసే ప్రతి ఒక్క ప్రేక్షకుడికి కొత్త అనుభూతిని కలిగిస్తూ ఆకట్టుకుంటున్న చిత్రం గామి అని అ చిత్రం హీరో విశ్వక్సేన్ తెలిపారు. సక్సెస్ మీట్ లో భాగంగా తిరుపతికి విచ్చేసిన ఈ చిత్రం యూనిట్. బుధవారం ఓ ప్రవేట్ హెటల్లో మీడియాతో మాట్లాడారు. సరికొత్త రీతిలో ఎంతో రిస్క్ తీసుకొని ఈ సినిమాను రూపొందించడం జరిగిందన్నారు. సినిమా విడుదలైన నాలుగు రోజులకు కూడా కలెక్షన్స్ ఎక్కడా తగ్గకుండా విజయవంతంగా నడుస్తోందని తెలిపారు. గామిని చిత్రాన్ని ఆదరిస్తున్న ప్రేక్షకులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతులు తెలియజేశారు. ప్రస్తుతం తాను గ్యాన్స్ ఆఫ్ గోదావరి సినిమాలో నటిస్తున్నానని, మరో రెండు, మూడు సినిమాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గామి చిత్రం హీరోయిన్ చాందిని చౌదరి, దర్శకుడు విద్యాధరరావు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, మినిస్ట్రీ ఆఫ్ స్పోర్ట్స్ అండ్ యూత్ అఫైర్స్ సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న మేరా పెహల ఓట్ దేశ్ కేలియే క్యాంపెయిన్ లోభాగంగా ఎన్.ఎస్ ఎస్.రీజనల్ డైరెక్టరేట్ ఇచ్చిన పిలుపమేరకు, బుధవారం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 కుంట్రపాకంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవ శిబిరంలో, ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు. దేశం ఎన్నికలకు సిద్ధమవుతున్న ఈ తరుణంలో యువత తొలిసారిగా ఓటు వేసే వారు ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య ప్రక్రియలో నిమగ్నమై దేశ నిర్మాణానికి దోహదపడాలని పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా దేశ సమగ్రభివృద్దే ధ్యేయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.అనంతరం యూనిట్ 3 ప్రోగ్రాం అధికారిని డాక్టర్ నీరజ మాట్లాడుతూ దేశ భవితను నిర్దేశించేది ఓటర్ అని, అందుకే యువత నిర్లక్ష్య ధోరణి, నిర్లిప్తత విడనాడి రాబోయే ఎన్నికలలో చురుకైన పాత్ర పోషించాలన్నారు.సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవడంలో ప్రధాన పాత్ర పోషించాలని కోరారు. ప్రజాస్వామ్యానికి పునాది ఓటు అనే సత్యాన్ని అందరూ గుర్తించేలా ప్రేరణ కలిగించాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ యశోదమ్మ, జెడ్పీటీసీ రత్నమ్మ, సర్పంచ్ శుభ పద్మ నాభంరెడ్డి, పంచాయతీ సెక్రటరీ మురళి, గ్రామస్థులు పాల్గొన్నారు.



## సంజీవయ్య యువసేన అధ్యక్షుడు పొట్లపూడి రాజేష్‌కు పార్టీ కీలక పదవి



**నాయుడుపేట సూర్యమేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా వైయస్సార్ ట్రేడ్ యూనియన్ విభాగ కమిటీలో సెక్రటరీగా నాయుడుపేట వాసి, కిలివేటి సంజీవయ్య యువసేన అధ్యక్షుడు పోట్లపూడి రాజేష్‌ను నియమించారు. ఈ సందర్భంగా నెల్లూరులోని ఎమ్మెల్యే సంజీవయ్య నివాసం వద్ద కు చేరుకున్న పొట్లపూడి రాజేష్ కిలివేటి సంజీవయ్యను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ప్రియతమ నేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కృషితో నాయుడు పేటకు చెందిన యువ నాయకుడు,సంజీవయ్య యువసేన అధ్యక్షులు, ఉత్సాహవంతుడు పోట్లపూడి రాజేష్ కు తిరుపతి జిల్లా వైయస్సార్ ట్రేడ్ యూనియన్ విభాగ కమిటీ సెక్రటరీగా అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా పొట్లపూడి రాజేష్ మాట్లాడుతూ నాకు ఇంతటి గొప్ప అవకాశం కల్పించినటువంటి సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్యకు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి, సూళ్లూరుపేట నియోజకవర్గ నాయకుల కు ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా యొక్క హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## తూనికలు-కొలతల అధికారుల అకస్మిక తనిఖీ



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పట్టణంలో బట్టల షాపులు, జనరల్ షాపులలో మదనపల్లి తూనికలు -కొలతల ఇన్స్పెక్టర్ తన బృదంతో కలసి అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందస్తుగా వచ్చిన సమాచారం మేరకు చౌడేపల్లి పరిసర ప్రాంతాలలో తూకాలలో మోసాలు జరుగుతున్నట్లు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆవిడ వివరించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రమాదేవి మాట్లాడుతూ షాపుల నిర్వాహకులు ఖచ్చితంగా లైసెన్స్‌లు తీసుకొని,తూనికలు,కొలతలు ఖచ్చితంగా పాటించాలని,ప్రతి వస్తువుపైన ఎంఆర్‌పి ఉండాలని అట్లు లేనియడల తనిఖీలలో పట్టుబడితే భారీగా అపరాదం చెల్లించాల్సి వస్తుందని ఆవిడ అన్నారు. ఈ తనిఖీలలో భాగంగా ఈ రోజు ఏడు చోట్ల అపరాధం విధించినట్లు ఇన్‌స్పెక్టర్ హెచ్.రమాదేవి వెల్లడించారు.

## స్వర్గీయ గీతాంజలి కి న్యాయం చేయాలి. నాయుడుపేట మున్సిపల్ ఛైర్మన్ కటకం దీపిక.




**నాయుడుపేట మేజర్ న్యూస్:** టీడీపీ, జనసేన సోషల్ మీడియా సైకోల దాష్టికానికి బలైన సోదరి గీతాంజలి కి సత్వర న్యాయం జరగాలని మునిసిపల్ చైర్మన్ కటకం దీపిక ఆధ్వర్యంలో నాయుడుపేటలో జరిగిన కొవ్వొత్తుల ర్యాలీ లో సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు. అనంతరం కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ సోషల్ మీడియాలో ఇలాంటి వికృత చేష్టలకు ఇంకెవరూ పాల్పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు. ప్రపంచానికి తెలిసేలా భారీ ఎత్తున మంచి జరిగితే మంచి జరిగింది అని చెప్పటం కూడా పాపం అన్నట్టు టీడీపీ %ఉ% జనసేన పార్టీల సోషల్ మీడియా రాక్షస మంద ట్రోలింగ్ దాడి చేసిందని వారు చేసిన ట్రోలింగ్ కు మనస్థాపం చెందిన గీతాంజలి అకాల మరణం బాధాకరం అని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు.

## ఘనంగా ముగిసిన అవధాన కార్యక్రమం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలో వారం రోజులు పాటు జరిగిన అవధాన సంఘం 2 బుధవారంతో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రపతి పురస్కార గ్రహీతలు, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం పూర్వ డీన్ ప్రొ.కొంపెల్ల రామసూర్యనారాయణ విచ్చేసి అవధానం గొప్పతనం అనే అంశం పైన చక్కటి ఉపన్యాసాన్ని ఇచ్చారు. అవధాన కళ అనేది సామాన్య విషయం కాదు అని, ప్రత్యేకించి విద్యార్థుల్లో జ్ఞాపకశక్తిని, స్మరణశక్తిని, సర్జనాత్మకశక్తిని సూచిస్తుందన్నారు. ప్రొ.సంపదానంద మిశ్ర ఋషిహుడ్ యూనివర్సిటీ హర్యానా సెంటర్ ఫర్ హ్యూమన్ సైన్స్ డైరెక్టర్ మాట్లాడుతూ అవధాన సంఘం 2 ద్వారా అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో తిరుపతిలో నిర్వహించడం జరిగినదన్నారు. సభాధ్యక్షులుగా వ్యవహరించిన వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్సార్ కృష్ణమూర్తి మాట్లాడుతూ అవధాన సంఘం 2 కార్యక్రమం ద్వారా మంచి జ్ఞానపటిమను పెంపొందించడానికి, జ్ఞాపకశక్తిని పెంపొందించడానికి నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ ప్రొ.టి.వి. రాఘవాచార్యులు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్జే రమాశ్రీ, కోఆర్డినేటర్ ప్రొ.సచ్చిదానందమూర్తి, అడిషనల్ కోఆర్డినేటర్స్ డా.వైష్ణవి, డా.ఆర్.లక్ష్మీనారాయణ, శ్రీనీలాబ్ శర్మ పాల్గొన్నారు.

## చౌడేపల్లి ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన శివప్రసాద్

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** చౌడేపల్లి మండల ఎంపీడీవోగా కె.వి శివప్రసాద్ నియమితులయ్యారు బుధవారం ఈ మేరకు ఆయన స్థానిక కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు గతంలో ఇక్కడ పనిచేసిన వెంకటేశు ఐరాల మండలానికి బదిలీ అయ్యారు నెల్లూరు నుంచి శివప్రసాద్ ఇక్కడికి నియమితులయ్యారు.

## పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించడమే జగనన్న లక్ష్యం: కిలివేటి సంజీవయ్య



**నాయుడుపేట మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణం లో నూతనంగా 5 కోట్ల 13 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిని సూళ్లూరుపేట శాసనస భ్యులు కిలివేటి సంజీవయ్య, ఎన్‌డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపికలు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే రాష్ట్రంలో 17 నూతన మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారని అన్నారు. వైద్యం అందక ఏ పేదవాడు చనిపోకూడదనే ఉద్దేశంతో కార్పొరేట్ స్థాయిలో ఆసుపత్రులను నిర్మించి, వైద్యులతో పాటు పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మీజూరు చంద్రకళ మాట్లాడుతూ పేదలకు వైద్య సేవలు అందించడంలో తమ సిబ్బంది ఎల్లప్పుడూ వెనకాడరని, నాయుడుపేట చుట్టూ ఉన్న జాతీయ రహదారులలో ప్రమాదాల శాతం అధికంగా ఉన్నప్పటికీ అత్యవసరమైన వేల 24 గంటలు వైద్య సేవలు అందించడానికి తాను తన సిబ్బంది సంసిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, ఎన్ డి సి సి బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైసీపీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కటకం జయరామయ్య, నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, బైనా మల్లిఖార్జునరెడ్డి, రత్నశ్రీ, పోట్లపూడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన సీఎం జగన్

**గూడూరు మేజర్ న్యూస్:** ప్రజలకు ఇచ్చిన మాట తప్పక హామీలు నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రజలు ఆదరించాలని రాష్ట్ర మంత్రి, తిరుపతి పార్లమెంట్ సమన్వయకర్త పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కోరారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని వాకాడులో మాజీ ముఖ్యమంత్రి దివంగత నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఆరువందల హామీలిచ్చి నెరవేర్చలేదని, మన నాయకుడు చెప్పిన హామీలన్నింటినీ నెరవేర్చారని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి పేర్కొన్నారు. వాకాడులో ఏర్పాటు చేసిన నియోజక



వర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి విగ్రహాన్ని ఆయన స్వగ్రామమైన వాకాడులో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గూడూరు, వెంకటగిరి నియోజకవర్గాల నుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన నియోజక వర్గ స్ధాయి సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల సమయంలో ఆరు వందల హామీలిచ్చారని, ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని గుర్తు చేశారు. మన నాయకుడు జగన్మోహన్ రెడ్డి ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు.వచ్చే ఎన్నికల్లో గూడూరునుండి మురళి,వెంకటగిరినుండి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, ఎంపిగా గురుమూర్తిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు. ఇంకా మరికొందరు మాట్లాడారు. ఈ సమావేశంలో ఎంపి గురుమూర్తి,ఎమ్మెల్సీలు మేరిగ మురళీధర్,బల్లి కల్యాణ్ చక్రవర్తి, సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి,స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పొనకా దేవసేనమ్మ, ఎన్.డి.సిసి బ్యాంకు చైర్మన్ సత్యనారాయణ, కోడూరు మిరారెడ్డి,ఎ.ఎం.సి చైర్మన్ యమునమ్మ, జడ్పీటీసీ యామిని, నాయకులు పాల్గొన్నారు.

## జనార్ధన్ రెడ్డి విగ్రహావిష్కరణకు తరలి వెళ్లిన గూడూర వైసిపి కార్యకర్తలు

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** వాకాడులో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గూడూరునుండి ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్,స్వచ్ఛఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,వైకాపా సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి,నాయకులు తరలి వెళ్ళారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి చిల్లకూరు మండలంలోని ఎ-ఫైవ్ హోటల్ కు రానుండడంతో వీరంతా అక్కడికి చేరుకున్నారు. గూడూరు నుండి వాహనాలు, మోటారు సైకిళ్ళతో భారీ ర్యాలీ చేపట్టారు.అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.హోటల్ కు చేరుకున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పార్టీ నియోజక వర్గ సమన్వయకర్త మేరిగ మురళీధర్,స్వచ్ఛ ఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ తదితరులు పూలబొకేలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అక్కడనుండి వాకాడుకు బయలు దేరగా.కోట క్రాస్ రోడ్డు వద్ద గజ మాలతో మంత్రిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపి గురుమూర్తి, పార్టీ జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి,పురపాలక మాజీ



చైర్ పర్సన్ కోడూరు కల్పలత,నాయకులు బొమిడి శ్రీనివాసులు,ఎద్దల నరేంద్రరెడ్డి,చేవూరు విజయమోహన్ రెడ్డి,జడ్పీటీసీ సభ్యురాలు యామిని,ఎ.ఎం.సి చైర్మన్ యమునమ్మ,కోదండ రామయ్య,సురేష్ రెడ్డి, ముని,సాయి,హాషిమ్, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ స్థాయిలో ఉన్నతమైన విద్య నందిస్తున్న జగనన్న: డిప్యూటీ సీఎం

**కార్వేటి నగర్ మేజర్‌న్యూస్ :** కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించడమే జగనన్న లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి కే.నారాయణస్వామి పేర్కొన్నారు. బుధవారం రాత్రి కార్వేటినగరం నందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు రూసా 2.0 పథకం క్రింద ఒక కోటి 40 లక్షలతో నిర్మించిన నూతన భవన సముదాయాల ను డిప్యూటీ సీఎం,కమిషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ డా.పోలా భాస్కర్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కె. నారాయణ స్వామి మాట్లాడుతూ… రాష్ట్రంలోని విద్యార్థులు విద్యాభ్యాసంలో ఎటువంటి కష్టాలు పడకూడదనే జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన అందిస్తూ, కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ కళాశాలలను తీరు మెరుగు పరచి విద్యను అందిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కమిషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ డా.పోలా భాస్కర్ మాట్లాడుతూ కళాశాలలోని ఆధునాతన విద్యా శిక్షణా వనరులను ఉపయోగించుకుని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ పూర్తియినా వెంటనే జేకేసీ, ఏపీఎస్-ఎస్ఓసీ లాంటి సాంకేతిక ఉద్యోగ కల్పన సంస్థల ద్వారా అందిస్తున్న ఉపాధిని నిరుద్యోగ యువత వినియోగిం చుకోవాలని తెలిపారు. అనంతరం కమీషనర్ కళాశాల లోని పలు రికార్డులను పరిశీలించి, ప్రిన్సిపాల్ తో సహా అధ్యాపక సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విజయులు రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.